## రాష్టానికే తలమానికంగా మంచిర్యాల అభివృద్ధి



మంచిర్యాలక్రైం : మంచిర్యాల నియోజకవర్గాన్ని రా ష్ట్రానికే తలమానికంగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసా గర్‌రావు అన్నారు. ఆదివారం మంచిర్యాల సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనం తరం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే 50కోట్లతో చేప ట్టిన ఆసుపత్రి పనులు పూర్తి చేశామన్నా రు. మరో 250 కోట్లు త్వరలోనే మంజూ రవుతాయన్నారు.

తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం 07 ఏప్రిల్ 2025 | పేజీలు-23

# అంగరంగ వైభవంగా రాముల వారి కళ్యాణం

### పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మరెడ్డి

### మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిన్ రెడ్డి





కౌడిపల్లి
ప్రజా జ్యోతి ఏప్రిల్ 6

మండల కేంద్రమైన కౌడిపల్లిలో ఆదివారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ అభయ రామాలయంలో రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది నర్సాపూర్ మాజీఎమ్మెల్యే ,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిలుముల సుజాతమ్మ ఆధ్వర్యంలో ఆలయ పూజారి ఫణీంద్ర శర్మ పర్యవేక్షణలో గ్రామ పురోహితులు కోలాచల రాజేశ్వర శర్మ ,సుమన్ శర్మ ,రాముల వారి కళ్యాణం నేత్రపర్వంగా జరిపించారు. గ్రామ హనుమాన్ మందిరం నుండి స్వామివారిని ఎదుర్కోలు నిర్వహించారు. అనంతరం రామాలయ - మిగతా2లో



# మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ రాహుల్ రాజ్

### ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో నాణ్యమైన మెనూ, ఉత్తమ విద్యాబోధన.

### జిల్లాలో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యం.

### ఆసుపత్రి, కేజీబీవీ, సబ్ స్టేషన్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన కలెక్టర్

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటూ సంక్షేమ పాఠశాలల్లో నాణ్యమైన మెనూ జిల్లాలో నిరంతర విద్యుత్ అందించడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టిక, ఓపి రిజిస్టర్ మందులు నిల్వ - మిగతా2లో



# అంగరంగ వైభవంగా రాముల వారి కళ్యాణం

-మొదటిపేజీ తరువాయి

ప్రాంగణంలో స్వామివారి కల్యాణం జరిపారు . ఉదయం ఆలయం లో సీతారామచంద్రస్వామిలకు పంచామృత అభిషేకం, గంద పుష్పాలంకరణ, గణపతి పూజ, పుణ్య వాచనం మంటప ఆరాధన, అఖండ దీపారాధన, అగ్ని ప్రతిష్ట ఎదుర్కొల్లు, ధ్వజారోహణం నిర్వహించి కళ్యాణం చేశారు. ఈ కళ్యాణం తిలకించేందుకు నర్సాపూర్ ప్రాంతం నుండి వివిధ గ్రామాల ప్రజలు తరలివచ్చి కళ్యాణంలో పాల్గొన్నారు స్వామివారికి .మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

రాములోరి కల్యాణంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి

శ్రీరామనవమి పురస్కరించుకొని మండల కేంద్రమైన కౌడిపల్లి తో పాటు వెల్మ కన్నా మహమ్మద్ నగర్ రాజుపేట గ్రామాలలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలకు ఆదివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ,మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కళ్యాణంలో పాల్గొన్నారు కళ్యాణ నిర్వహకులు ఘన స్వాగతం పలికి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాలతో సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాముల స్వామి వారి కృప కటక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చిలుముల పద్మ నర్సింహారెడ్డి,మాజీ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర రెడ్డి,,చిలుముల దుర్గా రెడ్డి,మాజీ జడ్పీటీసీ చిలుముల శేషా సాయి రెడ్డి , గ్రామ పెద్దలు చంద్రం కృష్ణ గౌడ్ డా,,పురుషోత్తం ,చిలుముల రాజీవ్ రెడ్డి , ,పి ఏ సి ఎస్ , ,వైస్ ఛైర్మన్ చిలుముల చిన్నం రెడ్జి, ఆర్యవైశ్య సంఘం నాయకులు ,కౌడ




శ్రీనివాస్ గుప్తా, ఉడుత రాజు గుప్తా, మటూరి శాకయ్య,పోల నవీన్ కుమార్,సందీప్ కుమార్ , బుజరం పెట్ మల్లేష్, నాండ్ల వెంకటేష్ గుప్తా,, సిద్దిరాములు గుప్తా,బాలకిషన్ గుప్తా, బ్రహ్మం చారి,కాలేరు శ్రీనివాస్

దర్జీ చంద్రం, దుర్గా గౌడ్, లక్ష్మణ్,సత్యానారాయణ గౌడ్, శేషగిరిరావు, అశోక్ , నర్సింలు శ్రీనివాస్ ,తిరుమలేష్, శ్రీనివాస్ యాదవ్,నీరజ ,మోతి లాల్ గౌడ్, కృష్ణ పటేల్ , మాజీ వైస్ ఎంపీపీ సున్నం సతీష్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సారా రామా గౌడ్, వైస్ ఎంపీపీ నవీన్ ,నాయిని మహేష్ గౌడ్, రాజశేఖర్, గ్రామ పెద్దలు యువకులు, వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ గ్రూపుల్లోకి పోలీసులు?

**గ్రామాల నుంచి నగరాల్లోని వార్డుల దాకా..**

**ప్రజలు ఏమనుకుంటున్నారో తెలియాలి**

**ప్రభుత్వం ఆదేశం.. రంగంలోకి ఇంటెలిజెన్స్**

**హైదరాబాద్ :** 'మన ప్రభుత్వం గురించి.. పనితనం గురించి ప్రజలు ఏమనుకుంటున్నారు? మనకు వ్యతిరేకంగా ఎవరెవరు పోస్టులు పెడుతున్నారు? వాళ్లను కట్టడి చేయడం ఎలా? గ్రామాల్లో మన పార్టీ పరిస్థితి ఎలా ఉంది? తక్షణమే తెలుసుకోండి..' అని సీఎం రేవంత్‌రెడ్డి సహా ప్రభుత్వ పెద్దలు అలా ఆదేశించారో లేదో.. నిఘా వ్యవస్థ ఇలా రంగంలోకి దూకినట్టు తెలిసింది. 'బుజ్జగిస్తారో.. భయపెడతారో.. ఎలా దారిలోకి తెచ్చుకుంటారో తెలియదు. గ్రామాల నుంచి, మండలం, జిల్లా స్థాయి వరకు వాట్సాప్ గ్రూపుల్లో మన సిబ్బంది ఉండాలె. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతున్నదో ఎప్పటికప్పుడు సమాచారం అందించాలె. మీ కష్టానికి తగిన ప్రతిఫలం ఉంటుంది' అంటూ కిందిస్థాయి హోంగార్డు, కానిస్టేబుళ్ల వరకూ ఉన్నతాధికారుల నుంచి స్పష్టమై న ఆదేశాలు వచ్చినట్టు తెలిసింది. ఇప్పటికే స్టేషన్ల పరిధిలోని గ్రామాలపై కానిస్టేబుళ్లు, హోంగార్డులు వాట్సాప్ గ్రూపుల వేటలో నిమగ్నమైనట్టు తెలిసింది.

**'అన్నా.. మీ గ్రూప్‌లలో యాడ్ చేయండి..'**

గ్రామాల నుంచి ఎవరైనా పోలీస్‌స్టేషన్‌కు వస్తే.. 'మీ గ్రామంలో ఎన్ని వాట్సా ప్ గ్రూపులు ఉండొచ్చు. పార్టీల గ్రూపు లు, ఊరి అభివృద్ధి గ్రూపులు, కులాల వారీగా, మతాల వారీగా, యూత్ గ్రూప్ లు, ఇంటిపేర్లతో ఉన్న గ్రూపులు, దావత్‌ల గ్రూపులు ఎన్ని ఉన్నాయి? వాటి అడ్మిన్‌లు ఎవరు? కొంచెం వివరాలు చెప్పండన్నా.. వాటిల్లో మమ్మల్ని కూడా యాడ్ చేయండి' అంటూ పోలీసులు బతిమాలుకుంటున్నట్టు తెలిసింది. గ్రా మాలు, పట్టణస్థాయి, రాష్ట్రస్థాయి గ్రూపు ల్లో ఏమేం జరుగుతున్నదో తెలుసుకునే బాధ్యతను ఆయా స్టేషన్ల పరిధిలోని కానిస్టేబుళ్లు, ఇంటెలిజెన్స్ సిబ్బంది, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది భుజాన వేసుకున్నారు. వాట్సాప్ గ్రూపుల్లో త్వరగా చేరడానికి మండలస్థాయి, గ్రామస్థాయిలోని కాంగ్రెస్ నాయకుల సహకారం తీసుకోవాలని పరోక్షంగా ఆదేశాలు ఇచ్చినట్టు తెలిసింది.

**టార్గెట్ 3 లక్షల గ్రూపులు..?**

తెలంగాణలో 12,848 గ్రామాలు ఉండగా.. వాటికి ఆవాస గ్రామాలు కలిపి 13వేల పైచిలుకు ఉన్నాయి. వీటిల్లో ఒక్కో గ్రామంలో కనీసం విలేజ్ గ్రూపు-1, కులాల వారీగా-8, పార్టీల గ్రూపులు -4, మతాల వారీగా %-% 2, ఇంటిపేరిట- 5-10, దావత్‌లు, ఎంటర్‌టైన్‌మెంట్-2-5 వరకు మొత్తంగా 20 వాట్సాప్ గ్రూప్‌లున్నాయి. ఇక నగరాలు, మండలాలు, జిల్లా కేంద్రాల్లోని వార్డుల వారీగా గ్రూపులు, నిరుద్యోగుల గ్రూపులు, విద్యా సమాచారం గ్రూపులు, జర్నలిస్టుల గ్రూపులు, దినపత్రికల గ్రూపులు, ఆఖరికి డ్రంక్ అండ్ డ్రైవ్ గ్రూపులు మొత్తం కలిపితే.. సుమారు 5.50 లక్షల పైగానే ఉంటాయని పోలీసుశాఖ అంచనాకు వచ్చినట్టు సమాచారం. వీటిల్లో కనీసం 3 లక్షల గ్రూపుల్లోని సమాచారం హెడ్ ఆఫీసుకు వచ్చేలా ఏర్పాట్లు చేయాలని, అవసరమైతే ఇందుకు ప్రత్యేకంగా ఒక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వ పెద్దలు నిర్దేశించినట్టు తెలిసింది.

## అన్న వచ్చిండంటే.. తమ్ముళ్లకు పండగే..

**పాపన్నపేట(మెదక్):** మెతుకుసీమ గులాబీ దళంలో పట్టు సాధించడానికి 'కంఠప్ప' పావులు కదుపుతున్నాడు. మెదక్ అసెంబ్లీ టికెట్‌పై కన్నేసిన ఆయన మొదట జిల్లా అధ్యక్ష పదవిపై ఆశలు పెంచుకుంటున్నాడు. ఈనెల 27న వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ అనంతరం పార్టీ సంస్థాగత ఎన్నికలపై దృష్టి పెడతారన్న సంకేతాల మేరకు ఆయన గులాబీ సైనికులను మచ్చి క చేసుకునే పనిలో పడ్డాడు. ఈక్రమంలో పాపన్నపేట మండల నాయకులకు వేసవి టూర్ ఆఫర్ చేశాడు. త్వరలోనే విహారయాత్రకు తరలివెళ్లేందుకు తమ్ముళ్లు తెగ ఆరాట పడుతున్నారు.

**అక్కను మరిచి.. అన్న పంచన చేరి**

ఇంత వరకు అక్క మాట జవ దాటని వీర విధేయులు సైతం.. కంఠప్ప పంచన చేరుతున్నారు. పాపన్నపేట మండలంలోని బీఆర్ఎస్ పార్టీలో ముఖ్యులైన పంచ పాండవులు. గ్రూపు రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. నియోజకవర్గ పర్యటనకు వచ్చినప్పుడల్లా వెంట తిరిగిన తమ్ముళ్లకు సాయంత్రం ఆయన విందు ఇచ్చి మచ్చిక చేసుకుంటున్నాడు. ఈనెల 1న గాంధారిపల్లిలో భారీ విందు ఏర్పాటు చేసి తమ్ముళ్లను ఖుషీ చేశాడు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ సంపాదించగలిగితే కాంగ్రెస్‌లో ప్రస్తుతం

## మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ రాహుల్ రాజ్

-మొదటిపేజీ తరువాయి

చేయి స్టోర్ రూమ్ సంబంధిత వాటిని పరిశీలించి ఆస్పత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టుకోవాలని, సమయపాలనతో విధులు సక్రమంగా నిర్వహించి ప్రభుత్వం ఆదేశించిన లక్ష్యాలను చేరుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం కస్తూర్బ గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ పరిశీలిస్తూ విద్యార్థులను ప్రశ్నలతో జవాబులతో సామర్థ్యాలను పరీక్షించారు. సానుకూల సమాధానం విద్యార్థుల నుండి రాబట్టి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన మెనూ అందించి క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన అందించాలని చెప్పారు. స్టోర్ రూం ను పరిశీలిస్తూ కూరగాయలు పప్పు దినుసులు నాణ్యతతో కూడినవి ఉండాలని, భోజనం తయారు చేసిన వెంటనే రుచి సూచి ప్రాధాన్యతనిస్తూ తయారు చేసిన మెనూ తప్పనిసరిగా

టేస్ట్ చేసి చూడాలని అనంతరం విద్యార్థులకు భోజనాన్ని వడ్డించాలని చెప్పారు. జిల్లాలో ఉన్న అన్ని సంక్షేమ పాఠశాలలు వసతి గృహాలు కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ఉంటున్నాయని కలెక్టర్ వివరించారు.

అనంతరం మండల కేంద్రంలో 33/11 %ఖ౦% విద్యుత్ సబ్‌స్టేషన్ పరిశీలించి సబ్ స్టేషన్ ద్వారా మండల కేంద్రంలో ఎన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా అవుతుంది. 24 గంటలు విద్యుత్ అందించడానికి మీ శాఖ ద్వారా తీసుకున్న చర్యలు ఓవర్ లోడింగ్

సంబంధించిన విషయాలను విద్యుత్ శాఖ అధికారులు అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కోతలు లేని విద్యుత్ అందించడం లక్ష్యంగా అధికారులను సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఎంఎల్ హెచ్ పీ లావణ్య , పి హెచ్ ఏన్ వసంత, ఎ ఎన్ ఏం అనిత హాస్పిటల్ సిబ్బంది,సబ్ స్టేషన్ ఆపరేటర్ నర్సింలు,అంగన్ వాడి సిబ్బంది సంభందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పరిగి, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)



పరిగి పట్టణ కేంద్రంలోని మారుతి కిరణ్ బూనేటి వారి నివాసంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి పార్టీ జెండాను ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిట్టచివరి పేదల సంక్షేమమే లక్ష్యంగా అంత్యోదయ విధానంతో ఏకాత్మక మానవ తావాదం ఆచరణగా ఆర్థిక, సాంస్కృతిక జాతీయవాదమే సిద్ధాంతంగా సర్వస్పర్శి - సర్వవ్యాపిగా దేశవ్యాప్తంగా నలుమూలల విస్తరించి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా, దేశహితం కోసం పనిచేస్తున్న ప్రతియొక్క కార్యకర్తకి, నాయకులకు అలాగే మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పరిగి మండల అధ్యక్షులు డి ఆంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వెంకటయ్య, బిజెపి సీనియర్ నాయకులు వార్ల ఆంజనేయులు, మంచనపల్లి నరసింహులు, బిజెపి యువ నాయకులు జైశ్రీరామ్, అజయ్ గుప్తా, కేశవులు, శివ కుమార్, సుదర్శన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9న అన్నపూర్ణమాత దాసోహ భవన ప్రారంభం

**-ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రం అందజేసిన ఆలయ కమిటీ**

**-భక్తులకు నిత్య అన్నదానం పటేల్ కిరణ్ కుమార్**

తాండూర్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి:-



తాండూర్ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ బావిగీ భద్రేశ్వర దేవాలయం ప్రాంగణంలో ఈ నెల 9 ప్రారంభించనున్న అన్నపూర్ణ మాత దాసోహ( నిత్య అన్నదానం) భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని కోరుతూ ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్, దేవాదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్ తాండూర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల తొమ్మిది న ప్రారంభం కానున్న నిత్య అన్నదాన కార్యక్రమము భక్తులకు ప్రతిరోజు ఉంటుందని చెప్పారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని భక్తులకు సూచించారు.

# అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

**- వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కళ్యాణం.**

**- ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి.**

నర్వ ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి :



సీతారాముల విగ్రహాలకు నూతన వస్త్రాలను దరింపజేసి వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య గ్రామ ప్రజల సమక్షంలో అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణాన్ని జరిపించారు. నర్వ మండల కేంద్రంలోని రామాలయం దగ్గర సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని రాయికోడ్, ఉన్దేకోడు, రాంపూర్, లంకాల్, పెద్ద కడుమూర్, కల్వాల, యాంకి తదితర గ్రామాల్లోని ఆంజనేయ స్వామి ఆలయాల్లో సీతారాముల కళ్యాణం ఘనం గా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయాలను శుద్ధపరిచి మామిడాకు తోరణాలు కట్టి రంగు రంగుల పూలతో ఆలయాలను ముస్తాబు చేశారు. ఆలయ ఆవరణలో పాడిన భక్తి గీతాలతో గ్రామ ప్రజలంతా దైవభక్తి లో మునిగిపోయారు. సీతా రాముల విగ్రహాలను గ్రామంలోని పురవీధులలో పల్లకిలో సేవలో ఊరేగించారు. సీతారాముల వారికి భక్తులు కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, పాల్గోన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల మహా సభను విజయవంతం చేయాలి జిల్లా కో కన్వీనర్ దాంగర్ల వెంకటస్వామి

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి



ఈ నెల 9న నిర్వహించే భవన నిర్మాణ కార్మికుల జిల్లా రెండో మహాసభల ను విజయవంతం చేయాలని తాడూరు మండలంలోని పలు గ్రామాలను సందర్శిస్తూ భవన కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహిం చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల చట్టాలను రద్దు చేస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వం బిజెపిని ఇప్పటికైనా కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించు కోవాలని,కార్మికుల పొట్ట కొట్టకుండా కార్మికులను కాపాడవలసిందిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాం, కేంద్ర ప్రభుత్వం బడా పెట్టు దారులకు కొమ్ముకాస్తూ అనిల్ అంబానీ ముఖేష్ అంబానీ బడా బడా బాబులకు చట్టాలను చుట్టాలుగా చేస్తూ చేస్తున్న కార్మిక వ్యతిరేక సవరణ చట్టాన్ని ఏఐటీయూసీ వ్యతిరేకిస్తుదని, కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పగడ్బందీగా అమలు చేసి కార్మికులకు కార్మికుల కుటుంబాలకు భరోసా ఇవ్వాలని వారి పిల్లలకు ఉచిత విద్య అందించాలని,50 సంవత్సరాలు పైబడిన వారికి నెలకు 5000 పెన్షన్ ఇవ్వాలని,లేబర్ కార్డు కలిగిన కార్మికులకు మ్యారేజ్ గిఫ్ట్ కింద 30 వేల రూపాయలు ఇస్తున్నారని,అవి సరిపోవడం లేదు, కనుక లక్ష రూపాయలు ఇవ్వవలసిందిగా ఏఐటియుసి డిమాండ్,కార్మికుల కాన్పుల కోసం 30 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది ఇప్పుడు కానీ గవర్నమెంట్ హాస్పిటల్ కి పోతే తప్ప, ప్రైవేటు కార్పొరేట్ ఆస్పత్రిలోకి పోతే ఏ మూలకు సరిపోవడం లేదు అందుకనేసి 50 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కార్మికులు సహజ మరణం పొందితే 5 లక్షల రూపాయలు ఇవ్వాలని,యాక్సిడెంట్ మరణం చెందితే 10 లక్షలు ఎక్స్ గ్రేషియా,దహన సంస్కారాలకు రెండు లక్షల రూపాయలు ఇవ్

# అంగరంగ వైభవంగా బషీరాబాద్ మండలంలో సీతారాముల కళ్యాణం

బషీరాబాద్ ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి



శ్రీ రామనవమి పురస్కరించు కొని బషీరాబాద్ మండలంలో పలు గ్రామాలలో మార్మోగిన శ్రీరామ నామం, ఆదివారం రోజు బషీరా బాద్ మండలం కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో, జీవన్గి గ్రామాలలో హనుమాన్ మందిరం లో అంగరంగ వైభవంగా పూజారులచే వేద మంత్రోచ్ఛరణం, సీతా రాముల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమం లో మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు, భారీ ఎత్తున భక్తులు పాల్గొనడం జరిగింది, ఆలయ కమిటీ వారు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

# సన్న బియ్యం పేదలకు వరం

**పూడూరు మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాయకులు మొహమ్మద్ మోహిన్ పాషా**

పూడూరు ఏప్రిల్ 06( ప్రజా జ్యోతి):



పూడూరు మండల కేంద్రం లోని కీరవెల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కీరవెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోయిన్ పాషా ఆధ్వర్యంలో సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. గరీబోళ్ళు సైతం సన్న బియ్యం తినాలన్న అది కాంగ్రెస్ పార్టీ తీసుకున్న గొప్ప నిర్ణయం అని ఆయన ఒక ప్రకటనలో తెలియ జేశారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు దొడ్డు బియ్యం తినలేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు.మా కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఉచితంగా ప్రతి ఒక్కరికి ఆరు కిలోల బియ్యం పంపిణీ చేస్తున్నాం అదేవిధంగా 9 రకాలు కిట్టు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజా పాలనలో దర ఖాస్తులు ఇచ్చినటు వంటి ప్రతి ఆర్యులైన లబ్ధిదారులకు తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేసి వారికి కూడా సన్నబియ్యం సరఫరా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటం రామ చంద్రయ్య ఇబ్రహీం పటేల్ మోహిన్ కరీం కద్దు జమీల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):

మఖ్తల్ మండలంలోని భూత్పూర్ గ్రామంలో మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో లయన్స్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కంటి శస్త్ర చికిత్స చేసుకున్న వారికి ఉచిత కంటి అద్దాల అందజేత.. మఖ్తల్ నియోజకవర్గం మఖ్తల్ మండలం భూత్పూర్ గ్రామంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 35 మందికి సమస్యలు గుర్తించి, మహబూబ్ నగర్ లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేశారు. తిరిగి భూత్పూర్ గ్రామానికి చేరుకున్న వారికి ఆదివారము రోజు ఉచిత కంటి అద్దాలు, మందులు, పండ్లు%a% బ్రెడ్లు ఉచితంగా అందజేశారు. కంటి శస్త్ర చికిత్సలు చేసుకున్న వారు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో సైతం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్న శ్రీహరి అన్న సేవా సమితి కి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు భీమ్ సేన్ రావు,రఘుపతి రెడ్డి, వాకిటి నాగప్ప,బొంబాయి నరసింహ ,బద్దలయ్య శ్రీహరన్న సేవా సమితి సభ్యులు ఏ. రవికుమార్, నూరుద్దీన్ , అసముద్దీన్, బోయ నరసింహ , రామ్ రెడ్డి లయన్స్ ఆసుపత్రి సిబ్బంది సత్యం గౌడ్, ఖాజాద్దీన్ భూత్పూర్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



అడ్డాకుల 06. (ప్రజా జ్యోతి)

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం భూత్పూర్ మండలం అన్నా సాగర్ గ్రామంలోని రామాలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు. స్వామివారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పాలెం లో వైభవంగా సీతారామస్వామి కళ్యాణం



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి

బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలవెల్మంగ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీరామ నవమి సదర్భంగా ఆదివారం సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా వేదమూర్తులైన బ్రాహ్మణులచే వేద మంత్రో చరణల మధ్య శాస్త్రోక్తంగా జరిపిన్నట్లు ఆలయ వంశపారపర్య ధర్మ కర్త మనుసాని విష్ణుమూర్తి, ఆలయ కార్యనిర్వాణాధికారి సి.హెచ్. రంగారావులు తెలిపారు. కళ్యాణంలో పాల్గొన దంపతులకు, కళ్యాణ దాతలకు స్వామి అమ్మవారి శేష వస్త్రాలు,తలంబ్రాలు ప్రసాదాలు అందజేసారు. పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు ప్రత్యేకంగా ప్రసాదల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జయంత్ కుమార్, శుక్ల, చక్రపాణి, సిబ్బంది ఆర్.శివకుమార్, మాజీ ధర్మకర్తలు,మాజీ సర్పంచులు,గ్రామ ప్రజలు. భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## నేడు శ్రీపురంలో సత్యసాయి జ్యోతిర్మయి కార్యక్రమం

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలలో భాగంగా నాగర్ కర్నూల్ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నాగర్ మండల పరిధిలోని శ్రీపురం గ్రామంలో నేడు (సోమవారం) 100 ఇండ్లలో సాయంత్రం ఐదున్నర గంటలకు ఇంటింటి జ్యోతి ర్మయి దీపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ ఆదివారం తెలిపారు .వివిధ ప్రాంతాల నుండి వస్తున్న సత్యసాయి భక్తులచే ప్రత్యేకంగా సామూహిక భజన శ్రీపురంలోని తిరుపతయ్య గారింట్లో నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. కావున ఈ ప్రాంత సాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకు పాత్రులు కాగలరని కోరారు. వివరాల కు 9441303182 లో సంప్రదించాలన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**– రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగర పోతుంది: బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య**



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):

భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలోని గాంధీ చౌక్ (పాతబజార్) లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ స్ఫూర్తితో ఆరు ఏప్రిల్ 1980 నా దేశం ముందు అంటూ భారతీయ ప్రాధాన్యతతో కూడిన జాతీయవాదము ఊపిరిగా ఆవిర్భవించిన పార్టీ భారతీయ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. అంతకుముందు 1951 లో శ్యామ ప్రసాద్ ముఖర్జీ నాయకత్వంలో ఆర్ఎస్ఎస్ స్ఫూర్తితో భారతీయ జన సంఘ్ స్థాపించగా, 1975 లో నాటి ప్రధాని ఇందిరా గాంధీ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీ విధించిన అనంతరం 1977 ఎన్నికలలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దింపడానికి జనతా పార్టీలో విలీనం చేయడం జరిగింది మరల మూడు సంవత్సరాల అనంతరం ఆరు ఏప్రిల్ 1980 నా అటల్ బిహారి వాజ్పేయి అధ్యక్షతన భారతీయ జన సంఘ సిద్ధాంతాల కొనసాగింపుగా ఎల్ కె అద్వానీ సమన్వయంతో అయోధ్యలో రామాలయ నిర్మాణం, ఆర్టికల్ 370 రద్దు, ఉమ్మడి పౌరస్మృతి వంటి అంశాల సాధన దిశగా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రణాళికతో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం జరిగింది అని అన్నారు. భారతీయ జనతా పార్టీ క్రమేపి ఇంతింతై వటుడింతై, విశ్వవ్యాప్త గుర్తింపుతో ,దేశాన్ని విశ్వ గురువుగా మార్చి ఎంత శక్తి సామర్థ్యాలు సాధించడం వెనక నిబద్ధతతో కూడిన బలమైన జాతీయ భావ సిద్ధాంతం ప్రజల నమ్మకాన్ని సాధించింది. ముఖ్యంగా 1990 అనంతరం ఎప్పుడు 100 లోక్సభ స్థానాలకు తగ్గకుండా భారతీయ జనతా పార్టీ తన బలం పెంచుకుంటూ వచ్చింది. 1995 సంవత్సరంలో ఒకసారి 13 రోజులలో, మరోసారి 13 నెలల్లో కేవలం ఒక్క లోక్ సభ సభ్యుడిని ఇతర పక్షాల నుంచి రాబట్టుకునే అవకాశం ఉన్న ఆ ప్రయత్నం చేయకుండా మన ప్రధాని వాజ్పేయి గారు అధికారం కోల్పోయారు. అధికారం నిలుపుకునేందుకు అవినీతి, అనైతిక చర్యలకు పాల్పడకపోవడంతో ప్రజలలో మన పార్టీపై విశ్వాసం పెరగటం గమనార్హం అని అన్నారు. 2014 లో బిజెపి సొంతంగా 282 స్థానాలు, 2019లో 300 పైగా స్థానాలు, 2024లో 240 స్థానాలు సాధించడంలో నరేంద్ర మోడీ గారి సమర్థవంతమైన పాలనకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కర్ని స్వామి, దేవరెంటి నరసింహారెడ్డి, మల్లికార్జున్, అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, చీరాల సత్యనారాయణ, కావలి వెంకటేష్, సుకన్య శేఖర్, రేణుక నరసింహ, విద్యాసాగర్,మహేష్ సాగర్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి లింగం, బీజేవైఎం మండల అధ్యక్షుడు నరసింహ, కర్మచారి హనుమంతు, అరవింద్ రంకుల ఆంజనేయులు, నాగరాజు గౌడ్, రాజు గౌడ్, అశోక్, కృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఎల్.బి.సి లో కొనసాగుతున్న సహాయక చర్యలు టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ తోలేటి

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి




నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల SLBC టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నట్లు టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ తోలేటి ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం ఎస్ ఎల్ బి సి,టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద సహాయక బృందాల అధికారులతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సహాయక బృందాల అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇస్తూ రెట్టింపు సహాయక సిబ్బందితో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు .శ్రీరామనవమి పండుగ సందర్భంగా సహాయక బృందాలకు శుభాకాంక్షలు తెలియజేశారు.కుటుంబాలతో జరుపుకోవాల్సిన పండుగలను సైతం లెక్కచేయకుండా సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక సిబ్బందినీ ప్రత్యేకంగా అభినందించారు. ఎస్ ఎల్ బి సి, సొరంగం లో కొనసాగుతున్న మట్టి తవ్వకాలు ప్రతి రోజూ 20 మీటర్ల మేర చేపడుతూ, స్టీలు భాగాలను కత్తిరిస్తూ టన్నెల్ బయటికి తరలిస్తు నిరంతరాయంగా వస్తున్న ఊట నీటిని అత్యధిక సామర్థ్యం గల మోటార్ పంపుల ద్వారా బయటికి పంపింగ్ చేస్తున్నట్లు తెలిపారు.ప్రమాద ప్రదేశంలో నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం పరిశీలిస్తూ సహాయక బృందాలకు అవసరమైన సూచనలు సలహాలు అందజేస్తున్నారని, దక్షిణ మధ్య రైల్వే సహాయక సిబ్బందినిరంతరం స్టీల్ను కత్తిరించే పనులు చేపడుతూ మట్టి తవ్వకాలకు అనుగుణంగా కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టిని బయటకు తరలిస్తున్నట్లు తెలియజేశారు. టన్నెల్ లోపల సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక సిబ్బందిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారులను, సహాయక సిబ్బందికి కావలసిన సౌకర్యాలను, సామాగ్రిని అందిస్తున్న సిబ్బందిని అభినందించారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి



జిల్లా కేంద్రంలోని సీతారామస్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం శ్రీ రాముల వారి కళ్యాణం వైభవగా జరిగింది.ఈ సందర్భంగా దేవాలయం వద్ద మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేసారు.ఈ కార్యక్రమం మున్నూరు కాపు కుటుంబ సభ్యుల విరాళాలతో గత సంవత్సరం నుండి ఈ అన్న ప్రసాద కార్యక్రమాన్ని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. 6,500 మంది భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేసినట్లు మున్నూరు కాపు సంఘం సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల రాజేష్ రెడ్డి ఆయన సతీమణి సరిత మరియు ఎమ్మెల్సీ కూచుకుల దామోదర్ రెడ్డి పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం అందించడం జరిగింది.

# ఘనంగా అభ్యాస స్కూల్ వార్షికోత్సవ వేడుకలు





**- విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలి: మాజీ ఎంపిటిసి బలరాం రెడ్డి**

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):**

అభ్యాస స్కూల్ విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యా బోధన చేపట్టి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నట్లు స్కూల్ కరస్పాండెంట్ కర్నే స్వామి తెలిపారు. విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక విభాగం, క్రీడల్లో రాణించాలని మాజీ ఎంపిటిసి బలరాం రెడ్డి సూచించారు. శనివారం నారాయణ పేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని అభ్యాస ది స్కూల్ ప్రైవేట్ పాఠశాలలో 2025 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వార్షిక వేడుకలను పాఠశాల యాజమాన్యం రాజకీయ ప్రముఖులు సరస్వతి చిత్రపటానికి పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాలల్లో వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థుల లోని ప్రతిభ పాటవాలు వెలికి తీయడానికి దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలన్నారు. విద్యార్థుల చదువు విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి పెట్టి భవిష్యత్తులో ఉన్న శిఖరాలను అధిరోహించాలని, సోషల్ మీడియాలకు బానిసలు కాకుండా తగు జాగ్రత్తతో వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్న ఉన్నత స్థాయిలో స్థిరపడాలన్న ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతో పాటు తల్లిదండ్రుల పెంపకం చాలా ముఖ్యమని అన్నారు. వార్షికోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు పలు సందేశాత్మకమైన సాంస్కృతిక కార్యక్రమాలు, డ్యాన్సులు, కరాటే, పౌరాణిక దేశభక్తి నృత్యాలతో పలువురిని అబ్బుర పరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బలరాం రెడ్డి, దేవరెంటి నరసింహా రెడ్డి, మాజీ కౌన్సిలర్ కర్నె లక్ష్మి,రమేష్ రావు, ప్రభుత్వ ఉపాధ్యాయులు శ్రీనివాస్, విభీషణ్, స్కాలర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కర్నె క్రిష్ణమూర్తి, పాఠశాల ప్రిన్సిపాల్ శేషగిరి, విజయలక్ష్మి, అంబరీష్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణం రమనీయం భక్తులు వేలాదిగా తరలివచ్చారు

**- యన్మన్ బెట్ల గ్రామంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు**

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 6( ప్రజా జ్యోతి ప్రతినిధి)**



నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం యన్మన్ బెట్ల గ్రామంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణోత్సవం వేలాది భక్తుల నడుమ రమనీయంగా కొనసాగింది. అంతకు ముందు అర్చకులు బాలాజీ రావు భరద్వాజ్ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కాగా సీతారాముల కళ్యాణ మహోత్సవానికి వేలాదిగా భక్తులు తరలివచ్చి, సీతారాముల కల్యాణ మహోత్సవం తిలకించి తరించారు. అదేవిధంగా శ్రీరామనవమి సందర్భంగా శివ స్వాములు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం వితరణ చేశారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేశారు. అదేవిధంగా శ్రీరామనవమి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లాలో శ్రీరామనవమి వేడుకలను అన్ని ఆలయాల్లో ఘనంగా భక్తిశ్రద్ధల తో నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో అర్చకులు బాలాజీ రావు భరద్వాజ్, విజయ్ శర్మ మాజీ ఎంపీపీ నిరంజన్ రావు, మాజీ సర్పంచ్ పాశంనాగరాజు యాదవ్, టీ యూడ బ్ల్యూ జే ఐ జేయు యూనియన్ నియోజక వర్గ అధ్యక్షుడు మాలే రాజేందర్ గౌడ్, నాయకులు గుండ్రాతి శేఖర్ గౌడ్, రాజశేఖర్, పురుషోత్తం, శేరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి టైల్స్ యూనియన్

**- తోటి మిత్రులకు ఆర్థికంగా చేయూతనివ్వడం అభినందనీయం**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :**



శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి టైల్స్ యూనియన్ ఆపదలో ఉన్న వారిని ఆర్థికంగా చేయూతనియడం అభినందనీయమని స్థానిక ప్రజలు అంటున్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ మగ్గం నగర్‌లో నివాసం ఉండే శ్రీరాములు పుత్రుడుకి అనా రోగ్య కారణంగా బాధ పడుతున్నారని శ్రీ లక్ష్మీనరసింహస్వామి టైల్స్ యూనియన్ సభ్యులు తెలుసుకొని శ్రీరాములు నివాసానికి వెళ్లి వారిని పలకరించి మీకు ఏ ఆపద వచ్చిన యూనియన్ తరపున ముందుం టామని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం రూ. 5000 ఆర్థిక సహాయం అందజేశారు. యూనియన్ సభ్యులు తమకు అండగా ఉన్నందుకు శ్రీరాములు ఆనందం వ్యక్తపరిచారు. మన యూనియన్ సభ్యులు ఎవరికి ఏ ఆపద ఉన్న ఇలాగే ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి టైల్స్ యూనియన్ సభ్యులు పి రవి, రాము, సైదులు, లింగం, వీరస్వామి, బిక్షపతి, అరుణ్, నరసింహ, సతీష్, సిద్దు, ఎస్ నరసింహ, కే సిద్ధులు, పుల్లయ్య, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి)**



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి బోయిని పల్లిలో తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజ కవర్గం మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పరమేశ్వర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతి రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ పాటు జిల్లా, మండల స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు షేర్ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో హర్షవర్ధన్ రెడ్డి నివాసానికి వెళ్లి పూల బొకే అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, ఓబీసీ చైర్మన్ తూము వినయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగిరి, ఏఎంసి మెంబర్ రాజేందర్, రేష్మ,, బోయిన్పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మహేష్ యాదవ్, రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు నరసింహ చారి, నరసింహ, రాజు ముదిరాజ్, కొమ్ము బాబు, గిరి నాయుడు, శ్రీధర్ చారి, మామూలుద్దీన్, మరియు ముఖ్య నాయకులు పాల్గొని జిల్లా అధ్యక్షులు కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎల్లమ్మ బండలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**- కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జిల్లా గణేష్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :**

శ్రీరామ నవమి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ, ఎన్టీఆర్ నగర్, ఆశానగర్‌లో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పాల్గొని కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ సకల గుణ సంపన్నుడు శ్రీరాముడు, రామచంద్రుడికి ఎన్ని కష్టాలు ఎదురైనా ఏనాడూ ధర్మం వీడలేదని, అబద్ధం ఆడలేదని, ప్రజారంజక పాలకుడు శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయం అని అన్నారు. ఆ జానకీ వల్లభుడి ఆశీస్సులుమన అందరిపైన సదా ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సీతారాముల కల్యాణ మహోత్సవం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :**

వాడ వాడల శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఆదివారం శ్రీ రామనవమిని పురస్కరించు కొని సూరారం డివిజన్ పరిధిలో ని పలు కాలనీ వాసుల ఆహ్వానం మేరకు కల్యాణ మహోత్సవానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ మాజీ అధ్యక్షుడు కూన రాఘవేందర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యుఐ నాయకులు గొల్ల జాన్ ముఖ్య అతిథులుగా హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సమస్త మానవాళి సుఖసంతోషాలతో,అష్టైశ్వర్యాలతో తులతూగాలని, డివిజన్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలని కోరుకొని, అందరికి శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్ (బిల్లా), చిల్కా దిలీప్, జగన్ రెడ్డి, చింటు, శరత్, లక్ష్మా రెడ్డి, కిరణ్, ఉదయ్, దేవేందర్, భాను గౌడ్,కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణంలో మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకట్ రెడ్డి దంపతులు



**నందిగామ, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి):**

నందిగామ మండల కేంద్రంలోని శ్రీ శివ రామాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణాన్ని వేద పండితుల ఆశీర్వచనంతో మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకట్ రెడ్డి దంపతులు, వ్యాపారి సోమ సురేష్ దంపతులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఉత్స విగ్రహాలతో ఊరేగిం పు నిర్వహించారు. కళ్యాణ ఏర్పాట్ల నిర్వహణకు గ్రామానికి చెందిన కొందరు చదివింపులు ఇవ్వగా మిగతా ఖర్చు మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకట్ రెడ్డి తనవంతుగా ఆర్థిక సహాయం అందజేసి కళ్యాణము వైభవంగా జరిగే విధంగా సహాయం చేశారని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు కొండ విజయ్ కుమార్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):**

హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందా నగర్ జాతీయ రహదారిపై చలివేంద్రం ను హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ఆదివారం ప్రారంభిం చారు.ప్రారంభోత్సవ అనంతరం పాదాచారులకు మజ్జిగను అందచ ేశారు. వేసవి కాలంలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం గత 10 సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్నట్లు కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్య క్రమంలో మార్వాడీ సమాజ్ సభ్యులు సునీల్,రాజేశ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: శ్రీరామనవమి సందర్భంగా గాజుల రామారం, నిజాంపేట్ మున్సిపాలిటీ ప్రగతి నగర్, రాజీవ్ గృహ కల్ప, కెటిఆర్ కాలనీ, పూజిత కాలనీలలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సీతారాముల కళ్యాణ మహోత్స వంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ శ్రీరాములవారికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతు దేశం నలుమూలల ప్రజలు భక్తిశ్రద్ధలతో శ్రీరాముడిని కొలిచే పవిత్రమైన పర్వదినం శ్రీరామనవమి అన్నారు..సీతారాముల ఆశీస్సులతో, చల్లని దీవెనలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు..శ్రీరాముడు అనుగ్రహంతో ప్రజాపాలనలో, ప్రజా ప్రభుత్వం, ప్రజా సంక్షేమంలో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, శంకర్ యాదవ్, కోలన్ మహిపాల్ రెడ్డి, యువకిరణ్ రెడ్డి, నాగిరెడ్డి, శ్రీకాంత్, మధుసూదన్, సుధీర్ రెడ్డి, అశోక్, ఇందిరా, సురేందర్ కుమార్ యాదవ్ రంగారాయ్ ప్రసాద్, రవికుమార్, రామకృష్ణ, నాని, శరత్ చౌదరి,ఇంద్రాసేన రెడ్డి,శంకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి తో పాటు కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు..

## శ్రీరాముడి జీవితం అందరికి ఆదర్శనీయమని, రాముని సుగుణాలు, అచరణీయం, అనుసరణీయం

- సకల గుణాభిరాముడు, పితృవాక్య పరిపాలకుడు, మనందరికీ ఆదర్శప్రాయుడు ఆ శ్రీరామచంద్రుడు
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :**



శ్రీరామనవమి పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కేంద్ర మంత్రి వర్యులు సర్వే సత్యనారాయణ, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోట నీలిమ, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం సీతారాముల కల్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారతీయ కుటుంబ వ్యవస్థకు ప్రతిబింబంగా, పితృవాక్య పరిపాలకుడిగా, సత్యవాక్య పరిపాలితుడిగా, ఏకపత్నీవ్రతుడిగా, ఆదర్శ పాలకుడిగా శ్రీ రాముని జీవితం స్ఫూర్తిని పంచుతుంది. జీవితకాలంలో ఎదురయ్యే అనేక ఆటుపోట్లను తట్టుకుంటూ సుఖదుఃఖాల అనుభూతులను పొందు తూ ఒక ఆదర్శమయ జీవనాన్ని ఎలా కొనసాగించాలో శ్రీ రామకథ మనకు తెలియజేస్తుంది అని అన్నారు. యువతకు ఇదే ప్రేరణ, ఆదర్శం కావాలని ఆకాంక్షిస్తు, శ్రీరామ నవమి ప్రజలందరి జీవితాలలో ఆయురా రోగ్యాలు, సుఖసంతోషాలను నింపాలని, సకల జన లోక సంరక్షణమే శ్రీరామ నవమి పండుగ పరమార్థం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, మేడ్చెల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజానోళ్ళ లక్ష్మి, రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ రఫియా బేగం, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, మాజీ కార్పొరేటర్ నరేంద్ర ఆచార్య, కాంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహా యాదవ్, ఏఎంసి డైరెక్టర్ అరుణ్ గౌడ్, పవన్, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, ప్రసన్న కుమార్, శంకర్ నాయక్, గజానంద్ శేఖర్, మహేందర్, భరత్, రాము గౌడ్, ప్రవీణ్, రవి, సంధ్య, కౌసల్య, రేణుక, రేష్మ, కల్పన, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండి

- నల్లవెల్లి బొగ్గుల గుట్టపై వైభవంగా కళ్యాణోత్సవాలు
- కళ్యాణోత్సవాలను తిలకించి పులకించిన భక్తజనం
- ఆలయ చైర్మన్ గండికోట యాదయ్య ఆధ్వర్యంలో ఉత్సవాలు

**యాచారం, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):**



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నల్లవెల్లిలో బొగ్గుల గుట్ట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తజన సందోహం నడుమ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ గండికోట యాదయ్య, డైరెక్టర్లు పొన్నగంటి మోహన్, ఐలయ్య, కాసాని సత్య నారాయణ, సభావట్ శాంతి బిల్యా ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయంలో కొలువుదీరిన శ్రీ సీతా రాముల విగ్రహాలకు ఈదులకంటి ఇందు యశ్వంత్, గండికోట పావని అల్వాల్ దంపతులు కళ్యాణం జరిపించగా ఆలయ పురోహితులు ముది గొండ శ్రీధర్ శర్మ వేద మంత్రోచ్చరణాల నడుమ శాస్త్రోక్తంగా కళ్యాణో త్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం, ఇతర పరిసర ప్రాంతాల్లో రామనామం మార్మోగింది. ఉదయం నుంచే పరిసర గ్రామాల ప్రజలు ఆలయానికి బారులు తీరారు. సంప్రదాయ వస్త్రధారణలో సీతారాముల కళ్యాణం తిలకించి పులకించారు. సీతారాముల ఆశీస్సుల తోపాటు ఆంజనేయ స్వామి ఆశీర్వాదాలు స్వీకరించారు. కళ్యాణ అనం తరం పాల్గొన్న భక్తజన సందేహానికి అన్నదానం నిర్వహించగా వేలాది మంది అన్నదానంలో పాల్గొన్నారు. సీతారాముల ఆశీస్సులతోపాటు ఆంజనేయ స్వామి ఆశీర్వాదాలు స్వీకరించారు. మాజీ సర్పంచ్ రాజు, మాజీ ఎంపీటీసీ లక్ష్మీపతి గౌడ్, ఓరుగంటి యాదయ్య గౌడ్, ఉడుతల జంగయ్య గౌడ్, బోధనపల్లి బుచ్చిరెడ్డి, ఈదులకంటి శంకర్ గౌడ్, కానమోని జంగయ్య, బిఆర్ఎస్ అధ్యక్షులు కాసాని రవి గండికోట లక్ష్మీపతి ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒక సీసీ కెమెరా వంద మందితో సమానం ఎస్ఐ దేవరాజ్

**- కోట మైసమ్మ దేవాలయంలో సీసీ కెమెరాలు**
**- 20వేల రూపాయలు విరాళం అందచేసిన నవపేట రవీందర్ గౌడ్**

**నందిగామ, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి):**

నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో శ్రీరామ నవమి పురస్కరించుకుని కోట మైసమ్మ దేవాలయంలో సీసీ కెమెరాలకు 20 వేల రూపాయలు విరాళంగా అందచేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవపేట రవీందర్ గౌడ్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందిగామ ఎస్ఐ దేవరాజ్ హాజరై సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మందితో సమానం అని అన్నారు. రవీందర్ గౌడ్‌ను శాలువతో సన్మానించారు. సమాజసేవలో ముందు ఉండి ఆలయాల అభివృద్ధికి సహాయ సకారాలు అందచేసిన



రవీందర్ గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో దర్శన్ గౌడ్, అజయ్ గౌడ్, రమేష్, జంగయ్య, మహిపాల్, లింగం గౌడ్, సత్తయ్య, ప్రశాంత్ గౌడ్, ప్రవీణ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాములోరి కళ్యాణంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డ్ ఛైర్పర్సన్ రాగం సుజాత యాదవ్ ప్రథమ తనయుడు నూతన వధూవరులు రాగం అనిరుధ్ యాదవ్-జాగృతి లు సీత రాములకు పట్టు వస్త్రాలు సమర్పించి ఊరేగింపుగా రామచంద్ర మూర్తి పంతులుపర్యవేక్షణలో రామాలయంకు తరలివచ్చి సీతరాముల కళ్యాణంలో పాత్రులయ్యారు.శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్, ఎంఐజి, పాపిరెడ్డి కాలనీ, ఆదర్శ్ నగర్, బాపునగర్, నల్లగండ్ల హుడా మరియు వివిధ కాలనీలలో శ్రీరామనవమి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సీతారాముల కల్యాణ మహెూత్సవంలో" కార్పొరేటర్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదములను స్వీకరించారు. శ్రీ సీతారామచంద్రుల ఆశీస్సులకు పాత్రులయ్యారు.పచ్చటి పందిళ్లు. ముత్యాల తలంబ్రాలు వేదపండితుల మంత్రోచ్చారణలు మేళతాళల సందడి అశేష భక్తుల జయజయ ధ్వానాల నడుమ శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వైభవోపేతంగా సాగాయి. శేరిలింగంపల్లి నలుమూలల రాములోరి కల్యాణాన్ని



వేడుకగా నిర్వహించారు. జగధబిరాముడి పెండ్లి వేడుకను కనులారా వీక్షించిన భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు. జై శ్రీరాం.. జై జై శ్రీరాం నినాదాలు చేస్తూ భక్తిభావం చాటుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ మరియు డివిజన్ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా శ్రీరామనవమిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని, రాబోయే తరాలకు ఆదర్శనీయమైనదని కార్పొరేటర్ తెలిపారు.సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామచంద్రమూర్తులను ప్రార్థించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిర్యాల రాఘవరావు, మాజీ కౌన్సిలర్ సోమదాస్, రవీందర్ రావు, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,పవన్, మహేష్, పురం విష్ణు వర్ధన్ రెడ్డి, కృష్ణ రెడ్డి,కే రాంచందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,గోపాల్ యాదవ్, వార్డ్ మెంబర్ రాంబాబు, రాజ్ కుమార్, విజయ్, మహేందర్ సింగ్, హుడా ట్రేడ్ సెంటర్ రామాలయ కమిటీ మెంబర్స్, తదితర ఆలయ కమిటీ మెంబర్స్, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించిన బిజెపి నాయకులు

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):**

మియాపూర్ డివిజన్ లోఘనంగా భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా మియాపూర్ డివిజన్ లోని ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ వద్ద భారత మాత చిత్ర పటానికి తొలుతమాల వేసి, అనంతరం పార్టీ జెండా ఎగుర వేసి పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వంటి శేరిలింగంపల్లి నియోజక వర్గం మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు మాట్లాడుతూ దేశం కోసం, ధర్మకోసం ఇద్దరు ఎంపీల తో ప్రారంభమైన బిజెపి పార్టీ ఇంతింతై వటుడింతై అన్న చందంగా ప్రభల శక్తి మారిందని అన్నారు. దక్షిణ భారత దేశంలో కూడా బిజెపి చేస్తున్న సంస్కరణ ల పట్ల ఆకర్షితులై పార్టీ పై ప్రజలలో అభిమానం పెరిగిందని అలాగే పార్టీ విస్తరన జరిగి వచ్చేతెలంగాణ శాసన సభ ఎన్నికల్లో మార్పు సహజం బిజెపి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయం అని వక్తలు తెలిపారు. నిజాయితీ, దేశభక్తి, అంకిత భావం గల



కార్యకర్తల కృషి ఫలితం హ్యాట్రిక్ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం సమర్థ వంతమైన నాయకుడు దేశ ప్రధాని నరేంద్ర మోదీ చూపిన మార్గం లో ప్రతీ ఒక్కరూ నడవాలి అని తెలిపారు.

# లోకానికి ఆదర్శప్రాయుడు, ఏకపత్ని వ్రతుడు శ్రీరామచంద్రుడు

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :**

ఏకపత్నివ్రతుడు, లోకానికి ఆదర్శప్రాయుడు శ్రీరామచంద్రుడు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం శ్రీ రామ నవమి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం, కూకట్‌పల్లి డివిజన్‌లోని సంగీత్ నగర్, హనుమాన్ నగర్, ప్రగతినగర్, ఆస్బెస్టాస్ కాలనీ, పాపిరెడ్డి నగర్, పాపారాయుడు నగర్‌ల లోని మందిరాలలో నిర్వహించిన శ్రీ సీత రామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహెూత్సవ కార్యక్రమం లో పాల్గొని రాష్ట్ర ప్రజలందరికీ కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్ర రెడ్డి, శివకుమార్, మాచర్ల విష్ణు, రఘు గౌడ్, ఆంజనేయులు, కన్నారావు, గణేష్, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణం కమనీయం, రమణీయం

**-మొండిగౌరెల్లిలో ఘనంగా సీతారాముల కళ్యాణం**



**యాచారం, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని మొండిగౌరెల్లి గ్రామంలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవం కమనీయంగా రమనీయంగా ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కోలన్ పుష్పలత బుచ్చిరెడ్డి, మంజుల రామ్ రెడ్డి, ప్రసన్న శ్రీనివాస్ రెడ్డి, విమల మేఘనాథ్ రెడ్డి, రమాదేవి మల్లారెడ్డి, కుంచరాపు సుమిత్ర నర్సింహా రెడ్డి, మనుష సందీప్ రెడ్డి దంపతుల కుటుంబ సభ్యులు శ్రీరామ నవమిని పురస్కరించుకొని గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహించారు. కల్యాణోత్సవాల్లో పచ్చని తోరణాలు స్వాగతం పలుకగా మంగళ వాయిద్యాలు, మేళ తాళాల చప్పుల్ల నడుమ అర్చకుల వేదమంత్రాలతో కల్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రజల్లో భక్తుల్లో భక్తి భావం సంతరించుకోగా శ్రీ సీతారాముల కల్యాణాన్ని భక్తజన సందోహం కనులారా వీక్షించారు. అనంతరం భక్తజన సందోహానికి అన్నదానం నిర్వహించారు.అన్నదానంలో వేలాదిగా ప్రజలు భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాల్లో డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, మేకల యాదగిరి రెడ్డి, మర్రిపల్లి అంజయ్య యాదవ్, తాండ్ర శ్రీశైలం, తాండ్ర రవీందర్, బండి మీది కృష్ణ, గుర్రం శేఖర్ రెడ్డి, గుర్రం మహేందర్ రెడ్డి, వల్లముల బుచ్చి రెడ్డి, ఎలిమినేటి తిరుమల్ రెడ్డి, గుర్రం జగదీశ్వర్ రెడ్డి, కావలి పాండు, మేకల మధుసూదన్ రెడ్డి, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మన్మర్రి గ్రామంలో బాలరాముని ఫోటో ఫ్రేమ్ లు గ్రామ ప్రజలకు అందించిన కాంగ్రెస్ నాయకులు బండ లలిత వెంకట్ రెడ్డి దంపతులు



**షాబాద్ ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)**

మన్మర్రి గ్రామ ప్రజలకు బాలరామునిఫోటో ఫ్రేములు పంపిణీ కార్యక్రమం విజయవంతం చేసిన బండ లలిత వెంకట్ రెడ్డి పుణ్య దంపతులు, ఆయనకుటుభం, ఆయురా రోగ్యాలతో అష్ట ఐశ్వర్యాల తోసుఖసంతోషాలతో వుండాలని గ్రామ ప్రజలు ఆశీర్వదించ్చారు,శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం సందర్బంగా బండ వెంకట్ రెడ్డి తన కూతురు చిన్నారి కృప పేరుతో గ్రామ ప్రజలకు ఫోటో ఫ్రేమ్ లు పంపిణీ చేశారు మహిళలు పెద్ద మొత్తంలో ఫోటో ఫ్రేమ్ లు తీసుకోవడానికి ఉత్సహంతో ముందుకు వచ్చారు గ్రామ ప్రజలందరు వెంకట్ రెడ్డిని ఆశీర్వధించారు

## సీతారాంపురం లోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన పట్నం మహేందర్ రెడ్డి



**షాబాద్ ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి)**

షాబాద్ మండలం సీతారాంపురంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మహేందర్ రెడ్డి.

## వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహొత్సవం



**కీసర/ఏప్రిల్/06(ప్రజా జ్యోతి)**

స్వస్తిశ్రీ విశ్వ వాసు నామ సంవత్సరం శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణ మహొత్సవం సందర్భంగా కీసర శ్రీ రామాలయ మండ పంలో అంగరంగ వైభవంగా ఆదివారం చూడముచ్చటగా కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహొత్సవానికి ఆలయ చైర్మన్ నాయకపు వెంకటేష్ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు ,భక్తులు శ్రీరాముని సీతాదేవి ఎదుర్కోలు కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు.వేద పండితుల మంత్రోచ్ఛ రణల మధ్య స్వామివారి కల్యాణం వైభవంగా జరిగింది అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామి వారి కల్యాణానికి కీసర సుదర్శన్ చారి దంపతులు పుస్తె మెట్టెలు అందజేశారు.

## సకల గునాబి రాముడు శ్రీ రామచంద్రుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :**

పితృ వాక్య పరిపాలనలో, ధర్మ సంరక్షణలో సకల గునాబీ రాముడు శ్రీ రామచంద్రుడు అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శ్రీ సీతారాముల కల్యాణ మహొత్సవానికి అల్లాపూర్, పి ఆర్ నగర్, మోతీ నగర్లో భరత్ నగర్ లో, మూసాపేట, ఫతేనగర్, జింకలవాడ, దీన్ దయాల్ నగర్, బాలనగర్, బేగంపేట పలు దేవాలయాలలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహొత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీతారాముల అన్యోన్యమైన దాంపత్యం, లక్ష్మణుని నిస్వార్థమైన సహకారం, భరతుని నిష్కళంకమైన ప్రేమ, హనుమంతుని అచంచలమైన భక్తి, దశరథరాముల మధ్య కనిపించే తండ్రీకుమారుల ప్రేమ మనందరికీ ఆదర్శం అని అన్నారు. ఆ దివ్యమైన బంధాలు ప్రజల జీవితంలోనూ ప్రతిఫలించాలని ఆకాంక్షిస్తూ, శ్రీరాముని ఆశీస్సులు ప్రజల కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్



పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గురువులు చెప్పిన పాఠాలు వింటే విద్యార్థులు భవిష్యత్తులో జ్ఞానవంతులవుతారు

- సైఫాబాద్ ఏసిపి సంజయ్ కుమార్
- ఘనంగా లిటిల్ స్టార్ హై స్కూల్ 25 వ సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవం
- ఆటపాటలతో అలరించిన విద్యార్థుల
- పాల్గొన్న వందలాది విద్యార్థులు

**మొయినాబాద్ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి )**

గురువులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా వింటే విద్యార్థులు జ్ఞానవంతులు అవుతారని సైఫాబాద్ ఏసిపి సంజయ్ కుమార్ అన్నారు శనివారం వారం రాత్రి మొయినాబాద్ మండల కేంద్రంలో పద్మావతి గార్డెన్ లో లిటిల్ స్టార్ హై స్కూల్ సిల్వర్ జూబ్లీ ఘనంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సైఫాబాద్ ఏసిపి సంజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు గురువులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా వింటే భవిష్యత్తులో జ్ఞానవంతులు అవుతారు తల్లిదండ్రుల కంటే విద్యార్థి ఉన్నత స్థాయికి దిగినప్పుడు ఎక్కువ ఆనందపడేది. గురువులే అని తన గతంలో టీచర్గా చేసినటువంటి అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు సమాజంలో అన్నిటికంటే పదులైనటువంటిది. విద్యార్థు లు చదువుల సమయాన్ని దృష్టిలో పెట్టుకొని చదువుతో పాటు క్రమశిక్షణ ను కూడా అలవర్చుకోవాలని వెల్లడించారు ముఖ్యంగా ఉపాధ్యాయులు బోధించిన అంశాలను విద్యార్థులు మనసులో పెట్టుకొని క్రమశిక్షణతో పట్టుదలతో చదివితే ఉన్నత స్థానాలకు చేరుకువచ్చని వివరించారు అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి వెలకట్టలేనిదని బావి భారత భవిష్యత్తు



నిర్మాతలను ఉపాధ్యాయులే నిర్మిస్తారని గుర్తు చేశారు విద్యార్థి భవిష్యత్తు తరగతి గదులనే నిర్మించ బడుతుందని ఆలనాడు శ్రీ శ్రీ అన్నారని వెల్లడించారు విద్యార్థులు విద్యతో పాటు సమాజంలో సేవా గుణాలు అలవర్చుకోవాలని ఉద్బోధించారు కనిపించిన తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులను సైతం ఎక్కడ ఉన్న ఏ స్థాయిలో ఉన్న మర్చిపోకూడదని తద్వారా వారికి వీలు చిక్కినప్పుడల్లా పలకరింపులు సైతం చేసుకుంటూ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకోవాలని పేర్కొన్నారు అనంతరం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆకుల పద్మారావు, పాఠశాల ప్రిన్సిపల్ రాజశ్రీ, ఉపాధ్యాయులు జాఫర్, తలారి శ్రీకాంత్, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన ప్రారంభం ఆశాజనక భవిష్యత్తు: తల్లి శిశు ఆరోగ్యానికి ప్రాధాన్యం

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):**

ఒక కొత్త జీవితం అనేది దేవుడిచ్చిన అద్భుతమైన వరం! దీనికి మంచి ప్రారంభం కావాలంటే తల్లి, శిశువు ఆరోగ్యమే ప్రధాన బలంగా నిలుస్తుంది. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 2025కి ఆరోగ్యవంతమైన ప్రారంభం, ఆశాజనక భవిష్యత్తు అనే థీమ్ను ప్రకటించడంతో అందరి దృష్టి అనివార్యంగా తల్లి మరియు శిశు ఆరోగ్యం పైకి మళ్లించే అవకాశం ఏర్పడింది. ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్యదినోత్సవాన్ని జరుపు కొంటున్నాం. ప్రతి తల్లి, ప్రతి శిశువు ఆరోగ్యంగా ఉండేందుకు అవసం మైన చికిత్స, పోషణ అందాలనే లక్ష్యంగాపెట్టుకుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి రెండు నిమిషాలకు ఒక తల్లి గర్భధారణ సంబంధిత సమస్యల వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. అలాగే, 28 రోజులు కూడా పూర్తి కాకముందే ప్రతి ఏడాది 25 లక్షల కంటే ఎక్కువ శిశువులు చనిపోతున్నారు. ఇవి చాలావరకు సరైన వైద్యసేవలు, పోషకా హారంలో లోపం,పరిశుభ్రత లేక పోవడం వల్ల జరుగు తున్నాయి. ఈ సమస్యలపై చర్యలు తీసుకోవడం అత్యవసరం. ప్రపంచ ఆరోగ్య దినం సందర్భంగా హైటెక్ సిటీ లోని కేర్ హాస్పిటల్స్ సీనియర్ ప్రసూతి - గైనకాలజిస్ట్ డా.ఎస్.వి.లక్ష్మి మాట్లాడుతూ,ఒక తల్లి ఆరోగ్యం కుటుంబం ఆరోగ్యానికి మూలస్తంభం. గర్భధారణ సమయంలో సరైన వైద్యపరీక్షలు, సురక్షిత డెలివరీ, తగిన పోషకాహారం, సకాలంలో వైద్యసేవలు ఇవన్నీ తల్లి-శిశువు ఆరోగ్య భవిష్యత్తుకు చాలా కీలకం. తల్లి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం అంటే భవిష్యత్ తరాల ఆరోగ్యంపై పెట్టుబడి పెట్టడమే అని తెలిపారు. గర్భిణీలు తప్పనిసరిగా రెగ్యులర్గా వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ఇనుము,



అవసరమైన విటమిన్లతో కూడిన పోషకాహారాన్ని తీసుకోవడం ముఖ్యం. శరీర దృఢత్వం కోసం తగిన వ్యాయామం చేయాలి.తల్లి,శిశువు ఆరోగ్యానికి అవసర మైన వ్యాక్సినేషన్ తప్పకుండా తీసుకోవాలి. అలాగే, తీవ్రమైన నొప్పి, మగత, వాపు వంటి లక్షణాల్ని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవాలి. మానసికంగా ప్రశాంతంగా ఉండేందుకు కుటుంబ సభ్యులు, వైద్యుల మద్దతు తీసుకుంటూ ఒత్తిడిని తగ్గించుకోవడం కూడా ఆరోగ్యకరమైన గర్భధారణకు చాలా అవసరం అని డాక్టర్ ఎస్. వి. లక్ష్మి సూచించారు.ఈ దిశగా కేర్ హాస్పిటల్స్ ఆధునిక న్యోనటల్ కేర్ యూని ట్లు, తల్లి-శిశు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తోంది. ఆరోగ్య సేవలు అందుబాటులోకి తెచ్చేలా అవగాహన పెంచడం, పాలసీ మేకర్లు, డాక్టర్లు, ప్రజల మధ్య సహకారం పెరగడం చాలా అవసరం.

# సీతారామ కళ్యాణోత్సవములు పిఎ సి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)**

శ్రీరామ నవమి పర్వదినంను పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడాలో గల అలవేలి మంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో గౌరవ కార్పొరేటర్ శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్, ఈవో సత్యాచంద్ర రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. శ్రీరామ నవమి పర్వదినంన ప్రజలు అందరూ సుఖశాంతులతో గడపాలని ఆకాంక్షించారు. శ్రీ సీతారాముల వారి కృపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండలని, స్వామి వారి కృపా ప్రజలందరి పై ఉంటుంది అని, శ్రీ రామ నవమి సందర్భంగా రాములోరి కల్యాణం కనుల పండుగగా, అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియజేశారు. అదేవిధంగా శ్రీరామ నవమి, సీతారామ కళ్యాణం. వివాహముఎలా జరగాలో నేర్పి చూపించిన అవతారము శ్రీ రామ అవతారము. రామచంద్రమూర్తి అవతార పరిసమాప్తి జరిగి ఉండవచ్చు. రామనామ వైభవము మాత్రము అలా ఉండిపోయింది. వశిష్ఠుడు ఇచ్చిన రామనామము ఎంతగొప్పది అంటే ర అన్న అక్షరము అష్టాక్షరీ మహా మంత్రములోని ప్రధానమైన బీజాక్షరము. మ కారము పంచాక్షరీ మహా మంత్రములో ఉన్న ప్రధానమైన బీజాక్షరము. రామ అన్నప్పుడు అగ్ని బీజము అమృత బీజము అనుసంధానము ఎవరు రామ నామమును చదువుతుంటే ర అనడమువలన అగ్నిచేత పాపములు కాలిపోతాయి. మ అన్నప్పుడు నోరు మూసుకుని మళ్ళీ పాపములు లోపలకు వెళ్ళే అవకాశము ఉండదు. రాముని ఉద్దేశించి అనకపోయినా శ్రీరామ అన్నా రామ అన్న నామమునకు అంత శక్తి ఉన్నది. ఎంత కాలము రామనామము చెప్పబడుతుందో రామాయణము ఎంత కాలము చదవ బడుతుందో ఎంతకాలము రామచంద్రమూర్తిని మనము అనువర్తిస్తామో రాముడిని ఆదర్శముగా తీసుకుని బతుకుతామో అంతకాలము శ్రీరామ రాజ్యము విలసిల్లుతుంది. లోకము సుభిక్షముగా ఉంటుంది. రామచంద్రమూర్తి జీవితమును చెప్పుకుంటే చాలు. అందరికీ రామ భక్తి కలుగుగాక స్వామి మన చేత రామనామము పలికించుగాక రాముని యొక్క బలము పెరుగుగాక. అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, తెలుగు ప్రజలందరికి శ్రీ రామ నవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణోత్సవములో ప్రత్యేక పూజలు నిర్వహించిన వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):**

సీతారాముల దయతో మీ ఇంటిల్లిపాది ఆనంద ఆరోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకుంటూ ప్రజలందరికీ శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలిపిన వి జగదీశ్వర్ గౌడ్. శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో అనేక కాలనీలల్లో నిర్వహించిన శ్రీ సీత రాముల కల్యాణానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా శ్రీరాముడు పాటించిన ధర్మం,అందించిన సుపరిపాలన మనకు ఆదర్శం, లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాల కోర్చిన సీతా రాముల పవిత్ర బంధం అజరామరం అని,ప్రజల మాటకు విలువనిచ్చిన పాలనతో ఆనాడే ప్రజాస్వామ్య ప్రాధాన్యతను తెలియ జేసాడు శ్రీ రామచంద్రుడు అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్, వీరేందర్ గౌడ్, శ్రీమతి.సునీత ప్రభాకర్ రెడ్డి, ఉరిటీ వెంకట్ రావు, కట్ల శేఖర్ రెడ్డి,కృష్ణ గౌడ్,డాక్టర్.దశరథ్,మన్నెపల్లి సాంబశివరావు, మోహన్ ముదిరాజ్, యలమంచి ఉదయ్ కిరణ్, భరత్, కార్తిక్ గౌడ్, సురేందర్, విజేందర్ రెడ్డి,విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## గచ్చిబౌలి డివిజన్‌లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):**

శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి పరిధిలోని నల్లగండ్లలో గల అపర్ణ సైబర్ జోన్, అపర్ణ సరోవర్ జెనిత్, నవోదయ కాలని, మంజీర డైమండ్ హిట్స్, గోపనపల్లి తండా, గోపన పల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాల్లో ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తదితర ఆలయ కమిటీ సభ్యులు, తదితర కాలనీ అసోసియేషన్ సభ్యులు వారిని శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారు మాట్లాడుతూ శ్రీరాముడి జీవితం ఆచరణీయమని దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం ఆవిర్భవించిన అవతారమే శ్రీరామ అవతారం అని అన్నారు. శ్రీరాముడి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. శ్రీరామనవమి ప్రజలందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు, సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు. రాముడు చూపించిన ధర్మమార్గం వైపు మనల్ని నడిపిస్తూ కుటుంబం, సమాజం, దేశం పట్ల మన కర్తవ్యాలను, బాధ్యతలను గుర్తు చేసే ఉత్సవమని పేర్కొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అపర్ణ సైబర్ జోన్, అపర్ణ సరోవర్ జెనిత్, నవోదయ కాలని, మంజీర డైమండ్ హిట్స్, గోపనపల్లి తండా, గోపనపల్లి గ్రామం వాసులు, భక్తులు, పిల్లలు, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, స్థానిక నేతలు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**- గ్యారంటీల హామీలతో ప్రజల్ని మభ్యపెట్టిన కాంగ్రెస్**

**- బిజెపి ఎస్సి మోర్చా మాజి అధ్యక్షులు కొప్పు బాష**



**యాచారం, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బిజెపి పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో జెండాను ఎగరేశారు. బిజెపి ఎస్సి మోర్చా మాజి అధ్యక్షులు కొప్పు బాష మాట్లాడారు. పదేళ్లుగా గత కేసిఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో 6 గ్యారంటీల హామీల పేరుతో ప్రజల్ని మోసం చేసి మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు. గ్రామాల్లో బిజెపి శ్రేణులు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తూనే ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అధిక సంఖ్యలో సర్పంచులు, ఎంపీటీసీ స్థానాలు గెలిపించుకోవాలన్నారు. ఎన్నికలు ఎప్పుడైనా క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గొల్లపల్లి జంగయ్య గౌడ్ ఎలిమినేటి ప్రతాప్ రెడ్డి,నాయిని పాండు రెడ్డి, వన్నవడా రవీందర్ రెడ్డి, జర్పుల విజయ్ నాయక్, నడుకుడి కృష్ణ, పాండు చారీ, సంతోష గుప్త, మొగిలి శ్రీకాంత్ రెడ్డి, వన్నావడ శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రీసైకిల్ బాటిల్స్‌తో పర్యావరణ అనుకూల బెంచ్ ఆవిష్కరణ



**హైదరాబాద్, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :**

పర్యావరణ బాధ్యతలో భాగంగా దేశంలోని ప్రముఖ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ బ్రాండ్‌లలో ఒకటైన క్లియర్ ప్రీమియం వాటర్ డెహ్రాడూన్‌లో 38వ జాతీయ క్రీడల్లో మహారాణా ప్రతాప్ స్పోర్ట్స్ కాలేజీలో రీసైకిల్ ప్లాస్టిక్ బాటిళ్లతో తయారు చేసిన బెంచీలను ఏర్పాటు చేసినట్లు క్లియర్ ప్రీమియం వాటర్ ఫౌండర్, సీఈఓ నయన్ షా ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ వీటిని ఉత్తరాఖండ్ క్రీడల మంత్రి రేఖా ఆర్య సమక్షంలో ఆవిష్కరించినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉపయోగించిన ప్లాస్టిక్ బాటిళ్లను పబ్లిక్ యుటిలిటీలుగా మార్చడం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలపై లూప్‌ను మూసివేసి, పర్యావరణ ప్రయోజనాల కోసం నేరుగా నమూనాను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ డ్రైవ్‌తో విస్మరించిన బాటిళ్లను కూడా అర్థవంతంగా మిషన్ జీరో ప్లాస్టిక్ బాటిల్ వేస్ట్ సాధించవచ్చని ప్రపంచానికి చూపిస్తున్నామని చెప్పారు.

## శ్రీ సీతారామ స్వాముల కళ్యాణోత్సవానికి విరాళం

**- విరాళం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్**



**యాచారం, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):**

శ్రీశ్రీశ్రీ బొగ్గుల గట్టు శ్రీ సీతారామచంద్రస్వామి కొండపైన శ్రీరామ నవమి సందర్భంగా కల్యాణోత్సవాలకు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ విరాళం అందజేశారు. శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవానికి అన్న ప్రసాదమునకు బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ రూ. 51 వేల చెక్కును ఆలయ కమిటీ చైర్మన్ గండికోట యాదయ్యకు అందజేశారు. ఆలయ అభివృద్ధిలో భాగం గా విరాళాలను అందజేసినట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్య క్రమం లో దేవాలయం కమిటీ డైరెక్టర్లు, నల్లవెల్లి మాజీ సర్పంచ్ దేరంగుల రాజు, మాజీ ఎంపీటీసీ లక్ష్మీపతి గౌడ్, ఓరుగంటి యాదయ్య, బోధనంపల్లి బుచ్చిరెడ్డి, ఎమ్మె అయిలయ్య, కాసాని సత్యనారాయణ, పొన్నగంటి మోహన్, కాసాని రవి, గొరిగే హరికిషన్, వరికుప్పల వెంకటేష్, రత్నాల జంగయ్య, గోవింద్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## తల్లి, శిశువుల ఆరోగ్యమే లక్ష్యం

**- కేర్ హాస్పిటల్స్ సీనియర్ గైనకాలజిస్ట్ డా.ఎస్.వి.లక్ష్మి**



**హైదరాబాద్, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) :**

ప్రతి తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన చికిత్స, పోషణ అందాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు హైటెక్ సిటీ కేర్ హాస్పిటల్స్ సీనియర్ ప్రసూతి, గైనకాలజిస్ట్ డా.ఎస్.వి.లక్ష్మి తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ వో) ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య దినోత్సవం-25కి 'ఆరోగ్యవంతమైన ప్రారంభం, ఆశాజనక భవిష్యత్తు' అనే థీమ్‌ను ప్రకటించడంతో అందరి దృష్టి అనివార్యంగా తల్లి, శిశు ఆరోగ్యంపై మళ్లించే అవ కాశం ఏర్పడిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి రెండు నిమిషాల కు ఒక తల్లి గర్భధారణ సంబంధిత సమస్యల వల్ల ప్రాణాలు కోల్పో తున్నారు. అలాగే 28 రోజులు కూడా పూర్తి కాకముందే ప్రతి ఏడాది రూ.25 లక్షల కంటే ఎక్కువ శిశువులు చనిపోతున్నారని అన్నారు. ఇవి చాలావరకు సరైన వైద్యసేవలు, పోషకాహారంలో లోపం, పరిశుభ్రత లేకపోవడం వల్ల జరుగుతున్నాయన్నారు. ఈ సమస్యలపై చర్యలు తీసుకోవడం అత్యవసరం అన్నారు. డాక్టర్ ఎస్.వి.లక్ష్మి మాట్లాడుతూ గర్భిణీలు తప్పనిసరిగా రెగ్యులర్‌గా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఒత్తిడిని తగ్గించుకోవడం కూడా ఆరోగ్యకరమైన గర్భధారణకు చాలా అవసరం అన్నారు. ఈ దిశగా కేర్ హాస్పిటల్స్ ఆధునిక న్యోనటల్ కేర్ యూనిట్లు, తల్లి-శిశు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తోందన్నారు.

## కుస్తీ పోటీలో ఘనవిజయం సాధించిన మొదటి విజేత మహమ్మద్ పైల్వాన్

**- రెండో విజేతగా పాషా పైల్వాన్ భారత్ నగర్**

**జహీరాబాద్, ఏప్రిల్ 06( ప్రజా జ్యోతి న్యూస్ )**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం మల్చల్మ గ్రామంలో నిర్వ హించిన కుస్తీ పోటీలో ఘనవిజయం సాధించిన భారత్ నగర్ వాసి మొహమ్మద్ పైల్వాన్ మల్చల్మ గ్రామం దర్గా వద్ద ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా నిర్వహించిన కుస్తీ పోటీలు హోరా హోరీ గా నడిచాయి. చివరికి మొహమ్మద్ పల్వాన్ విజయ్ తగా నిలిచారు. రెండో విజేతగా పాషా పైల్వాన్ ( భారత్ నగర్ ) నివాసి విజేతగా నిలిచిన దర్గా కమిటీ బహుమతులు అందజేశారు. నిరంతరం ఆయన కు ఐఎన్ టియుసి సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఖదీర్ అహమ్మద్ (కె కె) విజేతగా నిలిచిన మొహమ్మద్ పైల్వాన్ కు అభి నందించారు. భారత్ నగర్ వాసిగా ఉండి మహమ్మద్ పల్వాన్ రాష్ట్రస్థాయిలో ఉన్న పైల్వాన్లను నేలకు వర్గించి విజయం సాధించడం సంతోష కరంగానే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్చల్ మాజీ సర్పంచ్, ముఖ్య అతిథిగా, మల్చల్మా మాజీ ఎంపీటీసీ ఎండి ఇస్మాయిల్ సబ్, పాండు పటేల్, కాంగ్రెస్ నాయకుడు ఎండి వహీదుద్దీన్, ఎండి కాజమల్లి, ఎం.బిచ్చారెడ్డి, చాంద్ పాషా, భారత్ నగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా రాములోరి కళ్యాణం ఆకట్టుకున్న మహిళల కోలాటం యువకుల నృత్యం

**- డిజె సౌండ్లతో విగ్రహాల ఊరేగింపు**

**కొల్చారం (ప్రజాజ్యోతి)**




మండల కేంద్రం కొల్చారంలోని శివాలయం లో సీతారాముల కల్యాణం. రంగు రంగుల పూలు, స్వాగత తోరణాలతో పెళ్లి వేడుకకు ముస్తాబైన ముత్యాల ముగ్గులు, తీరొక్కపూలతో అలంకరించిన పెళ్లి మండపంలో కల్యాణ క్రతువుకు సిద్ధం కాగా. సిరి కల్యాణపు తిలకం, బుగ్గన చుక్క పాదాలకు పారాణితో వరుడు రామయ్య, కస్తూరి - నామము, పూలజడ, బుగ్గన చుక్కతో వధువు సీతమ్మ తల్లి పెళ్లికి ముస్తాబయి ఆదివారం ఉదయం 9 గం. తిరుకల్యాణ మహోత్సవంతో కల్యాణ క్రతువు ప్రారంభమైంది. ఉదయం 10 గంటల ఎదుర్కోలు మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో రాములోరి పెండ్లి జరిగింది. ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను దంపతులు సమర్పించారు.గంగసాని రాజిరెడ్డి వనిత,పాలట శివకుమార్ గౌడ్ జయంతి, ముత్యం అనీల్ మానస, వినీల వంశీదర్ నలుగురు దంపతులు కళ్యాణం పై కూర్చోగా గ్రామ పురోహితులు కోలాచల శ్రీనివాస్ శర్మ వేద మంత్రముల మధ్య రాములోరి కళ్యాణం కనుల పండువగా జరిగింది.ఉదయం గ్రామ పురోహితులు కొలా చల శ్రీనివాస్ శర్మ ఇంటి నుండి శ్రీ సీతారామ లక్ష్మణ,ఆంజనేయ విగ్రహాలను అఖండ భజనలతో , డిజే సౌండ్ ల మధ్య యువకుల నృత్యలతో, మహిళల కోలాటం ఆడుతూ శివాలయా నికి తీసుకొచ్చారు. జూలకంటి సంగమేశ్వర్, రాజిరెడ్డి,పాండు రంగా చారి, చెన్నయ్య, రాజా గౌడ్, చిన్నరాములు ,ప్రభాకర్ ,కృష్ణ మూర్తి, గ్యాస్ కృష్ణ, బాలరాజ్, బొజ్జ వీరేశం, నర్సిములు, వీరేశం నాగరాజు, నాగయ్య, రామకృష్ణ గౌడ్, రాజేందర్ గౌడ్, దుర్గ ప్రసాద్ గౌడ్, సంతోష్, సంజీవ్ రావు, నాగభూషణం, ఆనంద్, ప్రవీణ్, శ్రీనివాస్, అనిల్, ఆంజనేయులు, పోచయ్య, రామాంజం, పాంద్ర వెంకటేష్, శ్రీనివాస్, రఘు, బాలకిషన్, అశోక్, లచ్చయ్య, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, సాకేత్, సాయి కిరణ్ రెడ్డి, క్రాంతి కిరణ్,దిక్షిత్, సాయి కిరణ్, ప్రవీణ్, అశోక్ గౌడ్, అంజనేయులు, శ్రీధర్, నాగేందర్, కృష్ణ, శ్రీనివాస్, అనిల్, వెంకటేశం, ముత్వం ప్రవీణ్, చిన్న రాములు, లక్ష్మినారాయణ గౌడ్, ముత్వం రఘు, రాజేందర్ గౌడ్, భూమేష్, శేఖర్, సంతోష్, రామానుజం, యాదగిరి, నాగరాజు, రఘు రామాచారి, సంతోష్, సిద్దిరాములు, వెంకటరమణ, పాండు రంగా చారి, అరుణ్, మహిళలు కోలాటం. భజన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## కమనీయం... శ్రీ సీతారాముల కల్యాణం ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దంపతులు

**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి**

**- కిటకిటలాడిన కోదండ రామాలయం**

**- రామనామ స్మరణతో మార్మోగిన దేవాలయాలు**

**మెదక్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 06**



శ్రీరామ నవమి వేడుకలు ఆదివారం మెదక్ జిల్లాలో కనులపండువగా సాగాయి. బాజాభజంత్రీలు, వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ శ్రీ సీతారాముల కల్యాణ మహోరీత్సవం వేడుకలు వైభవంగా నిర్వహిం చారు. జగదభిరాముడి కల్యాణాన్ని భక్తులు కనులారా వీక్షించి తరిం చారు. జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీ సీతారామ చంద్రస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా సాగింది. మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు దంపతులు ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించి కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి దంపతులు సైతం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిట లాడింది. ఉదయం మందుగా సేవపై స్వామివారి, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ఉంచి ఆలయం నుంచి కల్యాణ వేదిక వద్దకు తోడ్కొని వచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పీటలపై ప్రతిష్టింపజేశారు. ముందుగా విశ్వక్సేనారాధన నిర్వహించి కల్యాణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగింపజేయాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. అర్చక స్వాములు రక్షాబంధనాలను సీతా అమ్మవారి, రాముల వారి ముంజేతికి అలంకరింపజేశారు. సుముహూర్తం ప్రారంభం కాగానే ఆలయ ప్రధాన అర్చకులు భాష్యం మధుసూదన్ చార్యులు అమ్మవారి, స్వామివారి తలలపై జీలకర్రబెల్లం అలంకరించారు. మంగళసూత్రాన్ని భక్తులకు దర్శింపజేసి రాములవారి చేతులకు తాకించి సీతాదేవి మెడలో అలంకరి ంచారు. ఈ సందర్భంగా భక్తులు జయజయధ్వానాలు పలికారు. చివరగా తలంబ్రాలను సీతారాముల తలలపై ఉంచి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని ముగింపజేశారు. అనంతరం భక్తులు స్వామి వారి దర్శించుకున్నారు. భజన గేయాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. కల్యాణ మహోత్స వానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్‌లు బట్టి జగపతి, తొడుపునూరి చంద్రపాల్, మల్లి కార్జున్ గౌడ్, ఆలయ కమిటి చైర్మన్ బండ నరేందర్, సభ్యులు బాల్ రాజ్, పురుషోత్తం, బద్రినాథ్, నందిని శ్రీనివాస్, మల్లేశం, సకిలం శ్రీను, దేవేందర్ రెడ్డి, వేద పండితులు అభిలాష్ శర్మ, సాయిబాబా, కృష్ణ మూర్తి, శ్రీనివాస్ చారి,ఆయా పార్టీల నేతలు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# కళ్యాణం కమనీయం సీతారాముల కళ్యాణం



**- పెద్ద శంకరంపేటలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ వేడుకలు**

**- విద్యుత్ కాంతులతో కన్నుల పండగ పల్లకి సేవలో శ్రీరాముని ఎదురుకోలు**

**- భక్తులతో పోటెత్తిన రామాలయ మందిరం**

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి న్యూస్

పెద్ద శంకరంపేట్ కేంద్రంలో రామాలయం మందిరంలో సీతారాముల కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పట్టణంలోని ప్రజలు ఇంటింటి నుంచి ప్రతి ఒక్కరూ సీతారాముల కల్యాణాన్ని తిలకించడానికి తరలి రావడంతో రామాలయ ఆలయంలో భక్తులతో కిటకిటలాడింది. సీతారాములను ఆవరణలో పచ్చటి పందిర్లు వేసి అందంగా అలంకరించి సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఒకరోజు ముందుగానే ఆలయాన్ని విద్యుత్ కాంతులతో పచ్చటి పందిర్లతో ముస్తాబు చేసి శ్రీరామచంద్రుని పల్లకి సేవ ద్వారా శిశు మందిర్ వద్ద ఎదురుకొల్లు జరిపి రంగురంగుల విద్యుత్ కాంతుల



తో భాజా భజంత్రీలు కోలాటం నృత్యాల ద్వారా రామాలయానికి తీసుకు వచ్చారు. ఉదయం నుండి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. సీతారాముల కళ్యాణం భాజా భజంత్రీల మధ్య వేద మంత్రాలు ముత్యాల తలంబ్రాలతో కళ్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణులు మంత్రోచ్ఛరణల మధ్య జరిగిన సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కళ్యాణం అనంతరం భక్తులు సీతారాములకు ప్రత్యేకమైన పూజలు చేసి పట్టు వస్త్రాలు ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .రామాలయ ఆలయ కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు... సీతారాముల కళ్యాణాన్ని తిలకించడానికి పెద్ద శంకరంపేట లోని ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు ,అన్ని కుల సంఘాల పెద్దలు, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, ప్రజలు, అధిక సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు...

## శ్రీరామనవమి అంగరంగ వైభవంగా నిర్వహణ ఎమ్మెల్యే దంపతుల పట్టు వస్త్రాల సమర్పణ

నారాయణఖేడ్:

మున్సిపల్ పట్టణ పరిధిలోని అత్యంత ప్రాచీనమైన ప్రసిద్ధ రామాలయంలో ఆదివారం శ్రీరామనవమిని అంగరంగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముని ఆదర్శంగా తీసుకొని, ఆయన ఆచరణలోని విలువలను అనుసరించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ మంజూరు చేసిన రూ. 50 లక్షల నిధుల విషయాన్ని వెల్లడించారు. కంగ్టీ శ్రీ సిద్దేశ్వర ఆలయం, కళ్యాణ మండపం, బోరంచ గ్రామ సంగమేశ్వర ఆలయం, అనంత సాగర్ గ్రామ శ్రీ సంగమేశ్వర ఆలయాలకు నిధులు మంజూరు చేయించామని పేర్కొన్నారు. దేవాలయాల అభివృద్ధి కోసం తనదైన శైలిలో కృషి చేస్తున్నామని, గతంలో ఎవరూ పట్టించుకోని ఈ అంశాన్ని తాను ముఖ్యంగా తీసుకున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ద్వారా దేవాలయాల అభివృద్ధి కొనసాగుతుందని తెలిపారు.అనంతరం నియోజకవర్గ ప్రజలందరిపై స్వామివారి ఆశీస్సులు



ఉండాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ కరణ్ గజేంద్రం మహారాజ్ ప్రవచనాన్ని ఎమ్మెల్యే దంపతులు శ్రవించి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మాజీ కౌన్సిలర్ వివేకానంద, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, మనూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకాష్ పాటిల్, హనుమాన్లు సెట్, పిఏసిఎస్ చైర్మన్ అశోక్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రూప్-2లో రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్ సాధించిన మనోహర్ రావు సన్మానం

**- జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ ఘన సన్మానం**

నారాయణఖేడ్, ఏప్రిల్ 6:



సిర్గాపూర్ మండలం ఉజిలంపాడ్ గ్రామానికి చెందిన పండరినాథ్ రావు కుమారుడు మనోహర్ రావు ఇటీవల నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలలో రాష్ట్రవ్యాప్తంగా మూడో ర్యాంక్ సాధించి ఘన విజయాన్ని నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన్ని ఘనంగా సన్మానిస్తూ, అభినందనలు తెలియ జేశారు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షేట్కార్. సన్మాన కార్యక్రమంలో ఆయనతో పాటు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షేట్కార్, పీసీసీ సభ్యులు కె. శ్రీనివాస్ పాల్గొన్నారు. మనోహర్ రావుకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ మాట్లాడుతూ – "మన నియోజకవర్గ యువత చదువులో ముందుండి, ఇటువంటి అత్యున్నత విజయాలు సాధించడం గర్వకారణం. యువత విద్యను ఆయుధంగా ఉపయోగించి మంచి ఉద్యోగాలు సాధించి దేశ సేవలో పాల్గొనాలి" అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివ పటేల్, బియస్ వీర్ శెట్టి, సాయి చరణ్, బక్షిరాం తదితరులు పాల్గొన్నారు. అభినందనలు అందుకున్న మనోహర్ రావు యువతకు ఆదర్శంగా నిలవాలని పలువురు వ్యక్తం చేశారు.

## బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహణ



కల్హే ర్. 6. ఏప్రిల్ ప్రజాజ్యోతి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం రుద్రారం.కల్హే ర్. సిర్గాపూర్ నిజాంపేట్. మండల కేంద్రాలలో మరియు గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నారాయణఖేడ్ మండల్ అధ్యక్షులు సిందోల్ దశరథ్ సీనియర్ నాయకులు విలాస్ రావు పాటిల్ హాజరయ్యారు. భూత్ అధ్యక్షులు గొల్ల విష్ణు పార్టీ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దశరథ్, సీనియర్ నాయకులు విలాస్ రావు మాట్లాడుతూ.. జన సంగ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిన్ దయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్‌పేయి, ఎల్. కే. అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శక్తి కేంద్రం ఇంచార్జి అంజిరెడ్డి,శక్తి కేంద్రం ఇంచార్జి రఘుపతి రెడ్డి,ప్రవీణ్, అరవింద్,విఠల్,రాజు,కిష్టయ్య, రాజు, భాను గోవింద్ అభిమానులు.తదితరులు పాల్గొన్నారు.

## మనోహరాబాద్ ప్రెస్ క్లబ్అధ్యక్షుడుగా...

**- గౌరవ అధ్యక్షుడు పురం మహేష్ రామాచారి**

**- ఉపాధ్యక్షులుగా రమేష్ భరత్ గౌడ్**



మనోహరాబాద్, ఏప్రిల్ 06 ( ప్రజా జ్యోతి )

మనోహరాబాద్ మండలం నూతన ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షుడిగా జోన్నోజి రామచారి (సాక్షి) ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షులు పురం మహేష్ తెలిపారు. ఆదివారం మనోహరాబాద్ మండలంలోని కా ళ్ళకల్ లో మండల విలేకరులు కలిసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రాగిశెట్టి శ్రీనివాస్ (నవ తెలంగాణ), ఉపాధ్యక్షులుగా భరత్ గౌడ్( వెలుగు), రమేష్ (ప్రజా జ్యోతి) సలహాదారులుగా వెంకటేష్ యాదవ్( వార్త), వీరబోయిన మహేష్( తెలంగాణ కేసరి),శివకృష్ణ గౌడ్ (నగర నిజం), ఆర్గనైజర్ గా సిహెచ్ నరేష్ (ఆంధ్రజ్యోతి), కార్యదర్శులుగా శ్రీకాంత్ (నమస్తే తెలంగాణ) చందు గౌడ్, (సిద్దిపేట్ టైమ్స్), కోశాధికారిగా వీరబోయిన శివకృష్ణ( ప్రజాపక్షం), నరాల శ్రీకాంత్( దిశ), సంయుక్త కార్యదర్శిగా శ్రావణ్ (టీజీఎన్ ఛానల్) , ఈసీ సభ్యులుగా ప్రవీణ్ (ఈనాడు) నరసింహ (మన తెలంగాణ, వీరబోయిన పృథ్వీరాజ్ (జనం న్యూస్) తదితరులను ఎన్నుకున్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):
మండల పరిధిలోని వేల్పుగొండలో రామచలం గుట్టపైన ఆత్మా నందం ఆశ్రమం దగ్గర రామాలయంలో వెంకట స్వామి ఆధ్వర్యం లో 41వ శ్రీ రామ కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి మండల కాంగ్రెస్ నాయకులు టేక్మల్ మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య,మాజీ ఎంపీటీసీ సక్రు నాయక్, యన్ యస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి, మండల ఎస్టి సెల్ అధ్యక్షులు సేవాలాల్, మండల కాంగ్రెస్ నాయకులు అబ్రహం, నరసింహారెడ్డి, సర్పని లక్ష్మణ్, సాయిబాబు, ప్రవీణ్ పలువురు నాయకులు, వివిధ మండలాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా రేగోడులో సీతారాముల కళ్యాణం



ప్రజా జ్యోతి రేగోడు:
మండల కేంద్రంలో కళ్యాణం సీతారాముల వారి కళ్యాణం వైభవం గా జరిగాయి రేగోడ్‌లో గోకర్ణేశ్వర ఆలయం నుండి హనుమాన్ ఆలయం వరకు పల్లకి సేవ నిర్వహించడం జరిగింది ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 6
కౌడిపల్లి మండలం మహ్మద్ నగర్ గ్రామానికి చెందిన 108 పైలెట్ కుమ్మరి శ్రీనివాస్ కొద్ది రోజుల క్రితం అకస్మికంగా గుండె పోటుతో మరణించడంతో అతని కుటుంబాన్ని పరామర్శించి మెదక్ జిల్లా 102 పైలెట్స్10,500 రూపాయలు నగదు ఆర్థిక సాహాయా న్ని అధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు గౌడ్, నరేష్ గౌడ్, యాదగిరి, రాజు, నాగరాజు, దత్తు, మోహన్, శంకర్ గౌడ్, ఆంజనేయులు, బాలకృష్ణ, నరేందర్, నవీన్, మహేందర్, వినేష్ గౌడ్, నర్సిములు పాల్గొన్నారు.

# వెల్మకన్నలో నేత్రపర్వంగా సీతారాముల కళ్యాణం

- హాజరైన ఎమ్మెల్యే సునీతా రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 6
మండల పరిధి వెల్మకన్న గ్రామంలో ఆదివారం శ్రీరామనవమి మహా పర్వదినాన్ని పురస్కరించుకొని బాలవీర హనుమాన్ ఆలయంలో గ్రామ పురోహితులు దేశాయిపేట మెట్టు రాములు శర్మ, గణేష్ శర్మ, ఆధ్వర్యం లో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీరామ చంద్రుల వారిని హనుమాన్ మందిరం నుండి ఎదుర్కోలు నిర్వహించి కళ్యాణం నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ కళ్యాణం తిలకించేందుకు భారీగా భక్తులు తరలివచ్చి కళ్యాణంలో పాల్గొన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి ,కళ్యాణంలో పాల్గొన్నారు. దేశాయిపేట మెట్టు రాములు శర్మ అతిథులను ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కళ్యాణంలో51 దంపతులు పాల్గొన్నారు అనంతరం బాలవిర హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులను ఉద్దేశించి మాట్లాడా రు ఆ శ్రీరాములవారి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షం గా ఉండాలని అన్నారు. అనంతరం హనుమాన్ మందిరం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్



కాజీపేట రాజేందర్, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కాజీపేట రాకేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాయిత లక్ష్మణ్, గ్రామ పెద్దలు కాజీపేట విటల్, సతీష్, సుదర్శన్ ,అశోక్,నరేష్ ,ముత్తులు,. మనోహర్, రాజు, మైపాల్ ,నగేష్, నర్సింలు, రాములు , లక్ష్మణ్ రవి సాగర్,రమణ, రాజు ,ముత్యాలు, సర్దన రాములు , సదాశివ పల్లి మాజీ సర్పంచ్ కాంద్ర శోభ నర్సింగ్ రావు ,కంచనపల్లి మాజీ సర్పంచ్ వర్రె రజిని సుధాకర్, నరహరి,గౌ రెడ్డి, శ్రీహరి,నాగరాజు ,బాలకృష్ణ, కృష్ణ గౌడ్, పామ్ శేఖర్ గ్రామ పెద్దలు ,యువకులు ప్రజలు,సదశివపల్లి, పాంపల్లి, బూర్గుగడ్డ, కాంచనపల్లి, లింగంపల్లి,కొట్టాల,పరిసర గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు

# వేల్పుగొండలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):
మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో శ్రీ రామచలం గుట్టపై శ్రీశ్రీశ్రీ ఆత్మనంద ఆశ్రమ పీఠాధిపతులు రాజయోగి వెంకటస్వామి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. చైత్ర శుద్ధ నవమి ఆదివారం రోజున ఉదయం వేద బ్రాహ్మణ పండితులచే గణపతి పూజ , గోపూజ గురుపూజ అగ్ని ప్రతిష్ట శ్రీరామ మూల మంత్రము, నిర్వహించారు. ఉదయం గ్రామ పూర వీధుల గుండా రామచలం గుట్ట పైకి బోనాలు, గండజ్యోతిలు, వివిధ రకాల మొక్కులు భక్తులు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం సీతారాముల విగ్రహాలను కళ్యాణ వేదికపై స్వాగతించి వేద బ్రాహ్మణ పండితులచే అంగరంగ వైభవంగా సీతారాముల వారి కళ్యాణాన్ని నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భక్తులు స్వామివారి దీవెనలు తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణోత్స వంలో పలు సంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు పాటలు భక్తులను కను విందు చేశాయి. సాయంత్రం సీతారాముల పల్లకి సేవ భజన సంకీర్తనల



తో గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కళ్యాణ రాముని సీతా అమ్మవారి పెండ్లి

- భక్తి జనంతో కిక్కిరిసిపోయిన పాండవుల చెరువు దేవాలయం
- పురోహితుల అనురాగ భాష్యం పరశులయిన భక్తజనం
- వేలాదిమందికి శ్రీరాముల సీతమ్మ వారి భోజన అన్న సమర్పణ

ప్రజా జ్యోతి రామాయంపేట ఏప్రిల్ 6
లోకాభిరాముడు రఘు రాముడు అయోధ్య రాముడైనా సకల గుణ పి రాముడు విశ్వానికి ప్రపంచానికి ఆదర్శమూర్తిగా నిలిచిన శ్రీరాముని నవమి సందర్భంగా రామాయంపేట మండలంలో రాయిలాపూర్ లక్ష్మాపూర్ తోనిగండ్ల అక్కన్నపేట నిజాంపేట మండలం కల్వకుంట చలిమేడగ్రామాల్లో అత్యంత వైభవంగా భక్తజనం శ్రీరాముల వారి సీతమ్మ వారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు పాండవుల చెరువు కట్టపై వెలసిన కళ్యాణ రాముని దేవాలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో వేలాది మంది భక్తులు కెక్కిరిసిన దేవాలయ సమూహంలో పురోహితుల అనురాగ భాష్యం కనుల విందుగా శ్రీరాముని పెళ్లి మనోహరంగా జరిగింది స్వామివారికి గంటసేపు మేళ తాళాలతో పెండ్లి తంతులతో వైభవంగా భక్తుల మధ్య కళ్యాణం నిర్వహించడం జరిగింది అత్యధిక సంఖ్యలో హాజరైన భక్తజనం ఎండ వేడిమి కూడా లెక్కచేయక స్వామివారి కల్యాణాన్ని కనులవిందుగా అస్వాదించారు వేల మందికి ప్రసాద వితరణ తో పాటు భోజన అన్న వితరణ సమర్పణ జరిగింది



అన్న సమర్పణలో వేలాదిమంది ప్రజలు పాల్గొని భోజనాలను ఆస్వాదిం చారు ఈ కార్యక్రమానికి రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్‌తో పాటు టి పి సి సి కార్యదర్శి కాంటారెడ్డి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ నాయకులు పాల్గొన్నారు పురోహితులు ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు ఆనవాయితీగా వస్తున్న మెదక్ రాములు కుటుంబం నుంచి ఆయన కుమారుడు వేణు దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రములు సమర్పించడం జరిగింది ఆనందోత్సవాల మధ్య శ్రీరామ నవమి కార్యక్రమాలు జరగడం పట్టణంలోని ప్రజలు శ్రీరాముని కళ్యాణ మహోత్సవం గురించి మాట్లాడుకోవడం కనిపించింది

# తూప్రాన్‌లో అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

- శ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ, దేవి ఉపాసకులు, సహస్రాధిక చండీయాగ దురందరులు.. ఆధ్వర్యంలో...!!
- శ్రీరామచంద్రుడి జీవితం సకల మానవాళికి ఆదర్శం..
- సకల లోకాలకు ఆదర్శవంతుడే- ఆ శ్రీరామచంద్రుడు..

తుప్రాన్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 6



ఆదివారం తూప్రాన్ పట్టణంలోని రామాలయంలో శ్రీరామనవమి వేడుకలను శ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ, దేవి ఉపాసకులు, సహస్రాధిక చండీయాగ దురందరులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవం గా నిర్వహించారు. ఆలయాల్లో చలువ పందిర్లు వేసి సీతారాముల కల్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు.ఆలయ ప్రాంగణమంతా రామ నామస్మరణతో మార్మోగింది.భాజా భజంత్రీల మధ్య వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు.ఆలయానికి భక్తులు పోటెత్తారు. వేదపండితుల మంత్రోచ్ఛరణాల మధ్య జరిగిన స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులు సీతారాములకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణం కమనీయం

జగదేవపూర్: ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)



శ్రీరామనవమి సందర్భంగా జగదేవపూర్ మండలంలో జంగంరెడ్డిపల్లి గ్రామంలో రామునిబండ ఆలయంలో ఆదివారం సీతారాముల కల్యాణం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎఫ్ డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణోత్సవంలో పాల్గొని సీతారాముల ఆశీర్వాదం తీసుకున్నారు. చిన్నకిష్టాపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే జగదేవపూర్‌లో రంగనాయకుల ఆలయం, వెంకటేశ్వర ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. తిగుల్, గొల్లపల్లి, బిజివెంకటాపూర్, చాట్లపల్లి, బస్వాపూర్, తిమ్మాపూర్, అలిరాజ్ పేట, ఇటిక్యాల, పీర్లపల్లి, ధర్మారం, లింగారెడ్డి పల్లి, దౌలాపూర్, మునిగడప, పలుగుగడ్డ గ్రామాలలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారి పల్లకి సేవతో ఊరేగించారు. భక్తులు అధికసంఖ్యలో కల్యాణోత్సవంలో పాల్గొని సీతారాముల ఆశీర్వాదం తీసుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రెడ్డి, ఐలయ్య, కనకయ్య, యాదవరెడ్డి, ఉపేందర్ రెడ్డి, భానుప్రకాష్ రావు, మహేందర్ రెడ్డి, కరుణాకర్, శ్రీనివాస్, నర్సింలు, లక్ష్మణ్ రాజ్, నరేష్, చంద్రశేఖర్, సుధాకర్, రాజు, లక్ష్మణ్, రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కుద్దుస్ కుటుంబానికి అండగా ఉంటాం డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి

జగదేవపూర్: ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)



జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ యూత్ నాయకుడు కుద్దుస్ (40) ఆదివారం గుండెపోటుతో మృత చెందారు. విషయం తెలుసుకున్న డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డితో కలిసి తిగుల్ గ్రామానికి చేరుకుని కుద్దుస్ కుటుంబాన్ని పరామర్శించారు. కుద్దుస్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ పార్టీ సీనియర్ యూత్ నాయకుడు కుద్దుస్ మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. మృతుడి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైరం కల్పించారు. కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని ఏ ఆపద వచ్చిన స్వయంగా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. అంతకుముందు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు కుద్దుస్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబాన్ని పరామర్శించి మనోధైరం కల్పించారు. అలాగే వైఎస్ఆర్సిపి టీఎస్ జిల్లా అధ్యక్షులు రామలింగారెడ్డి, నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ గౌడ్, స్వామినాథ్ కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కరుణాకర్, మహేందర్ రెడ్డి, నాయకులు జనార్దన్ రెడ్డి, లోకేష్, మనోజ్ , వెంకట్ రెడ్డి, వెంకట్, రాజు, రవి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా బిజెపి ఆవిర్భావ వేడుకలు

జగదేవపూర్: ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)

రాజ్యాంగ స్ఫూర్తిగా అండగా మలుచుకుని విలువలతో కూడిన రాజకీయాలతో సుపరిపాలన అందిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపి పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం జగదేవపూర్ మండలంలో మునిగడప, గొల్లపల్లి, జగదేవపూర్, ధర్మారం, లింగారెడ్డిపల్లి, అలీ రాజ్ పేట్, తీగుల్ , చాట్లపల్లి తదితర గ్రామలలో భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు గుర్రం శ్రీధర్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తారని తెలిపారు దేశ రక్షణ బీజేపీతోనే సాధ్యమని చెప్పారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా కార్యదర్శి లంబ నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కొమరోజు హరికృష్ణ చారి, కొంతం సుధాకర్, తిగుళ్ల యాదగిరి, మండల కార్యదర్శి కొట్టాల మల్లేశం, బత్తుల వెంకటేశం, యాదవ్, కందుకూరి కరుణాకర్, కిసాన్ బీజేవైఎం అధ్యక్షులు నర్రా రాజకుమార్, ఉపాధ్యక్షులు కుంటి బక్కుల శ్రీకాంత్ గౌడ్, రెడ్డి గారి చంద్రశేఖర్ రెడ్డి, పానకంటి కరుణాకర్ రెడ్డి, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ రాచమల్ల గోపి, కిసాన్ మోర్చా అధ్యక్షులు బీడ పర్వతాలు, కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరీ కేతోజు మహేష్ చారి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బిమరి గణేష్, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, సోషల్ మీడియా వట్టల శ్రీకాంత్, నాయకులు దుల్మిట్ట కనకయ్య, దేవుని మహేష్, రెడ్డమైన శ్రీకాంత్, శ్రీను, సాలేంద్రి కర్ణాకర్, శ్రీనివాస్, మాడమైన వెంకటేశం, చిట్టమైనా కృష్ణ, చంద నాగరాజు, కయ్యం ఉపేందర్ రెడ్డి, బొక్కల కనకయ్య, బొక్కల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి న్యూస్

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెద్ద శంకరంపేటలోని బిజెపి కార్యాలయంలో ఆదివారం మండల బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు.. భారతీయ జనతా పార్టీతోనే సుస్థిర పాలన అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్ అన్నారు. దేశం మొత్తంలో యువత మహిళలు అన్ని వర్గాల ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి మెజార్టీ స్థానాలను గెలుచుకుంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బుగుడాల కృష్ణ రాజ మళ్ళ సాయిలు రాజు భూషణం సురేష్ కృష్ణ. ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రామునిబండలో రాములోరి కల్యాణం

జగదేవపూర్:ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి)



జగదేపూర్ మండలంలోని జంగారెడ్డి పల్లి గ్రామంలోని రామాల యం (రామునిబండ) లో శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛా రణల మధ్య కల్యాణం ఘనంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో జగదేవపూర్ ఎస్ఐ చంద్ర మోహన్, గజ్వేల్ నియోజకవర్గ యువ జన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు తీగుల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాశ్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంగంరెడ్డి పల్లి తాజమాజీ సర్పంచ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పునుకు కొండయ్య, నర్శింలు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బునారి రాజు, జనార్దన్ రెడ్డి, వెంకటేష్, మాజీ డైరెక్టర్ బాలకిషన్, గ్రామస్తులు పాల్గోన్నారు.

# కుక్కల దాడిలో జింక మృతి

జగదేవపూర్, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)



కుక్కల దాడిలో జింక మృతి చెందిన సంఘటన జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామం లో ఆదివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఆదివారం తెల్లవారు జామున తిగుల్, గణేష్ పల్లి రోడ్డు పక్కన పంట భూమిలో కుక్కలు జింకను వెంటాడాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింక మృతి చెందింది. స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించగా వెంటనే బీట్ ఆఫీసర్ రాజు సంఘటన స్థలం చేరుకొని మృతి చెందిన జింకను పరిశీలించారు. పంచనామా చేశారు. పోస్ట్ మార్టం నిర్వహించి పూడ్చిపెడుతామని తెలిపారు.

## వెంకట్రావుపేటలో నేత్ర పర్వంగా సీతారాముల కళ్యాణం



**తొగుట ఏప్రిల్06 (ప్రజా జ్యోతి ):**

మండలంలోని వెంకట్రావుపేటలో శ్రీ రామ నవమిని పురస్కరించుకొని ఆదివారం హనుమాన్ దేవాలయ సన్నిధిలో భక్తమండలి ఆధ్వర్యంలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ అర్చకులు శ్రీ కృష్ణ చార్యుల చే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నేత్ర పార్వంగా జరిగింది. శ్రీ సీతారామ చంద్ర స్వామిల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, అనంతరం అభిషేకం, కళ్యాణో త్సవం, ఒడిబియ్యం, అన్నదాన కార్యక్రమంలు నిర్వహించారు..కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెంకట్రావుపేటలో ఘనంగా బిజెపి జెండావిష్కరణ



**తొగుట ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)**

బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం మండలంలోని వెంకట్రావుపేట లో బిజెపి జెండాను తాజా మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశం కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. బిజెపి పార్టీ తోనే దేశ రక్షణ ఉంటుందని వివరించారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం బిజెపితోనే సాధ్యమన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రధాని మోడీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వం వాటా కూడా ఉందని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పంది నరసింహులు. బండారి కృష్ణ గౌడ్. ఇప్ప శీను. వడ్డె రాములు మల్లేశం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

**చిన్నకోడూర్, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి):**

మండల పరిధి ఆయా గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగాఆయా గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ఎల్లవేళలా సీతారాముల కల్యాణ మహోత్సవం ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని కొనియాడారు. దేవునికి పండ్లు పలహారాలు, పువ్వులు, కొబ్బరికాయలు, కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందుప్రియాల్‌లో అంగరంగ వైభవంగా రాములోరి కల్యాణం

**- రాములవారి కళ్యాణం తిలకించిన భక్తులు**

**రాయపోల్ ఎప్రిల్ 06 ప్రజా జ్యోతి**



దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో ఆదివారం శ్రీసీతారామ చంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణలు, బాజా బజంత్రీలతో రామచంద్రస్వామి కళ్యాణం జరిగింది. అంతకుముందు ఆలయ ధర్మకర్త అన్నారెడ్డి సుబాష్ రెడ్డి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు. తలంబ్రాలను ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకొచ్చారు. శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం వేద బ్రాహ్మణ పండితుల మధ్య. భక్తుల జయ జయ ధ్వనుల మధ్య కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. కళ్యాణో త్సవం లో భాగంగా ఉదయం స్వామివారికి అభిషేకం, ఎదుర్కోళ్ళు నిర్వహించారు. సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో బాగంగా సోమ వారం పొన్నంగి సేవ, మంగళవారం హనుమత్‌సేవ, బుధవారం గరుడ సేవ జరుగుతుంది. గురువారం తెల్లవారు జామున స్వామివారి రథోత్సవం జరుగుతుంది. శుక్రవారం శేషహోమం, పూర్ణాహుతి, శ్రీ పుష్ప యాగం , ఉద్వాసనబలులు, సప్తవర్ణ ఏకాంత సేవ, తదితర కార్యక్రమాల తో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. అలాగే రాయ పోల్, దౌల్తాబాద్, అనాజీపూర్, వడ్డేపల్లి, ఎల్కల్, బేగంపేట మహ్మద్ షాపూర్ తదితర గ్రామాలలో శ్రీరామచంద్రస్వామి కళ్యాణం నిర్వహించారు.

# నర్మెట లో సీతారాముల కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించారు

**నంగునూరు (ప్రజా జ్యోతి)**



శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. నర్మెట, గ్రామాల్లో మొట్టమొదటి సారిగా సీతారాముల కళ్యాణం జరుపగా, కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపారు. కళ్యాణం లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణాన్ని కన్నులారా తిలకించారు. వేదమంత్రాల మధ్య జీలకర్ర బెల్లం, మంగళ సూత్రాన్ని పండితులు భక్తులకు దర్శింపజేసి శ్రీ రాముల వారి చేతికి తాకించి సీతాదేవి మెడలో అలంకరింపజేశారు. భక్తులు స్వామి వార్లకు ఓడి బియ్యం పోసి వారి మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పలు దేవాలయ సన్నిధిలో జరిగిన కళ్యాణం అనంతరం అన్న ప్రసాద వితరణ చేపట్టగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం వేళలో గ్రామాల్లో శోభయాత్రను కనులపండువగా భక్తులు భజనలు చేస్తూ, భక్తి గీతాలు అలపిస్తూ శోభయాత్రలో గ్రామస్తులు పాల్గొన్నారు

# ఈ నెల 9న అన్నపూర్ణమాత దాసోహ భవన ప్రారంభం

**- ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రం అందజేసిన ఆలయ కమిటీ**

**- భక్తులకు నిత్య అన్నదానం పటేల్ కిరణ్ కుమార్**

**తాండూర్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి:-**



తాండూర్ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ బావిగీ భద్రేశ్వర దేవాలయం ప్రాంగణంలో ఈ నెల 9 ప్రారంభించనున్న అన్నపూర్ణ మాత దాసోహ( నిత్య అన్నదానం) భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని రావాలని కోరుతూ ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్, దేవాదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్ తాండూర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల తొమ్మిది న ప్రారంభం కానున్న నిత్య అన్నదాన కార్యక్రమం ద్వారా భక్తులకు ప్రతిరోజు ఉంటుందని చెప్పారు. ఈనెల తొమ్మిదిన ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అన్నపూర్ణ దాసోహం (అన్నదానం) భవనాన్ని ఎమ్మెల్యే చే ప్రారంభిస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని భక్తులకు సూచించారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి






**పూడూర్ ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :**

పూడూరు మండల కేంద్రంలోని అంగడి చిట్టెంపల్లి గ్రామంలో డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్త గణపురం మొగులమ్మ వారి ఇంట్లో సన్నబియ్యంతో చేసిన వంటలను వారితో కలిసి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి భోజనం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ సూచన మేరకు పరిగి నియోజకవర్గంలో ఉన్న ప్రతి కార్యకర్త తన బాధ్యతగా జై బాపు, జై భీమ్, జై సంవిదన్, అభియాన్ కార్యక్రమాలను ప్రజల వద్దకు చేర్చి వీటి గురించి పూర్తిగా వివరించాలని కార్యకర్తలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# ధారూర్ లో ఘనంగా శ్రీరామనవమి మహోత్సవాలు

**– ఆలయాల్లో కిటకిటిలాడిన భక్త జనం,అన్నదాన కార్యక్రమాలు**

ధారూర్ ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి)

మండల వ్యాప్తంగా శ్రీ రామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాలు ఆదివారం నాడు ఆయా గ్రామాలలో భక్తులు ఘనంగా నిర్వహించారు. హనుమాన్, రామాలయాల్లో వేద పండితులు మధ్య కనుల పండుగగా సీతారాముల వారి కళ్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆలయాలను విద్యుత్ కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాశ్రీరామచంద్రుని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు. మధ్యాహ్నం సమయంలో భాజ బజంత్రీలు వేదమంత్రాలు ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహిం చారు. మండలంలోని వివిధ గ్రామాలలో రాముల వారి కళ్యాణాన్ని ఎంతో అంగరంగ వైభవంగా జరిపారు. నాగసముందర్ నాగారం,కేరెల్లి, కొండాపురం,కుక్కింద వంటి వివిధ గ్రామాల్లో సీతారాముల వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వేడుకలను తిలకిం చేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. అన్నదానలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. నాగసముందర్ గ్రామంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు కొల్లి సంగప్ప అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ తాజా ఉప సర్పంచ్ దొంద్రపల్లి భారతి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, వడ్ల శ్రీనివాస్, కమ్మెట శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, కమ్మరి రామ చంద్రయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివకుమార్, కానేంగారి అనంతయ్య, వడ్డే ఎల్లప్ప, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు దర్జీ రాజు, ఆలయ కమిటీ సభ్యులు కానంగారి శ్రీనివాస్,ఊరడి శేఖర్, వాగ్గని శ్రీశైలం,కమ్మరి సత్య నారాయణ, మాజీ తాజా వార్డ్ మెంబర్ రమేష్, మాదరి యాద్దప్ప,వంశీ కృష్ణ, అంజిలప్ప,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నాగేష్ ,ప్రాథమిక పాఠశాల రిటైర్డ్ హెడ్ మాస్టర్ ప్రభు లింగం, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణం అంగారంగా వైభోగంగా నిర్వహించారు

మోమిన్ పెట్ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి )

ఆదివారం మోమిన్పేట్ మండల పరిధిలోని మామిన్ పేట్ మండలంలో దుర్గం చెరువులో భజన వాయిద్యాలతో పూజా కార్యక్రమం చేయడం జరిగింది అదేవిధంగా అన్నదాన కార్యక్రమం చేశారు అదేవిధంగా పలు గ్రామాలు ఎన్కతల ఎంకేపల్లి గోవిందాపురం అమ్రాది కుర్తి మేక్వానంపల్లి మరంగాపల్లి ఆయా గ్రామాలలో సీతారాముల కళ్యాణం పురోహి తాదుల పై ఘనంగా నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రాంగణాన్ని రామనామ స్మరణతో మారం రోగింది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి మొక్కులు తీర్చుకున్నారు భజనలు పాటలు భక్తులు స్వామివారి కార్యక్రమానికి సందడి సందడిగా నెలకొంది దుర్గం చెరువు గ్రామస్తులు వారి గ్రామంలో అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీదేవాలయ కమిటీ చైర్మన్ రమేష్ పటేల్ కాంగ్రెస్ పార్టీఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంటు వెంకటేశం సీనియర్ నాయకుడు




శ్రీనివాస్ గౌడ్ సీనియర్ నాయకులు పల్లె నర్సింహులు సీనియర్ నాయకుడు జనార్ధన్ సీనియర్ నాయకుడు సత్యనారాయణ గౌడ్ గ్రామ పెద్దలు మహిళలు యోజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల వారి కళ్యాణోత్సవంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిబుయ్యని శ్రీనివాస్ రెడ్డి





యాలాల్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి

వికారాబాద్ జిల్లా యాలాల మండలం జుంటిపల్లి రామస్వామి దేవాలయంలో సీతారాముల వారి కళ్యాణోత్సవం కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తాండూరు ఎమ్మెల్యేబుయ్యని మనోహర్ రెడ్డి మరియు ఆయన సోదరుడు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా దేవాలయంలోని జంటుపల్లి రామస్వామి జాతరకు వచ్చేస్తున్న భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు అదేవిధంగా తాగునీటి సమస్య విద్యుత్తు వంటివి కమిటీ సభ్యులతో చర్చించారు ఎంతో పురాతనమైన ఈ దేవాలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దేవాలయం ఈవో రాజేందర్ రెడ్డి దేవాలయ కమిటీ చైర్మన్ శ్యాంసుందర్రావు రాఘవేంద్రరావు హనుమంతరావు డి సి సి బి జిల్లా వైస్ చైర్మన్ రవి గౌడ్ మాజీ జెడ్పిటిసి దారాసింగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల మాజీ సర్పంచులువివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు భక్తులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మద్యం మత్తులో ఆత్మహత్య

తొగుట ఏప్రిల్06 (ప్రజా జ్యోతి ):



మద్యం మత్తులో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని బంజేరుపల్లిలో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బంజేరుపల్లికి చెందిన బోమ్మ రాజు (35) సరిత దంపతులు, వీరికి కూతురు, కొడుకు ఉన్నారు. గ్రామంలో తనకున్న భూమిలో వ్యవసాయంతో పాటు కూలీ పనులు చేసుక హంటూ జీవనం సాగిస్తు న్నారు. గత కొన్ని నెలలుగా రాజు మద్యానికి బానిసగా మారాడు. దీంతో భార్యభర్తల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. మద్యం తాగవద్దని భార్య పలుమార్లు భర్త రాజుకు చెప్పిన మద్యం మానడం లేదు. ఆదివారం సరిత పనికి వెళ్లగా మద్యం మత్తులో ఉన్న రాజు ఇంట్లోనే ఊరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇంటికి వచ్చి చూసేసారికి కిందికి వేలాడుతూ కనిపించడంతో ఇరుగు పొరుగు వచ్చి కిందికి దిచ్చారు. అప్పటికే రాజు మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**– డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్**



సిద్దిపేట్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)

సిద్దిపేట జిల్లా కేంద్రంలోదామోదర్ నరసింహ ఆదేశాల మేరకు సిద్దిపేట పట్టణానికి చెందిన ఎండి రిజర్వాయర్కు డిసిసి నారాజు యాదవ్ 60 వేల రూపాయల సీఎంఆర్ చెక్కును అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరమీ .రాజు ,బత్తిని గణేష్ ,బర్ల .స్వామి ,గుండు వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవం

యాలాల్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి

వికారాబాద్ జిల్లా యాలాల మండలం యాలల గ్రామంలో ఘనంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవం వేడుకలుఆదివారం నిర్వహించడం ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాజీ ఎంపీపీ కర్ణం పురుషోత్తం రావుమాజీ ఎంపీపీటి బాలేశ్వర గుప్తా మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ కుటుంబ సమేతంగాగ్రామంలోని హనుమాన్ దేవాలయం లో నిర్వహించారు అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేశారుసిద్రాల శ్రీనివాస్ కుటుంబం నుండి సీతారాములవారికి తలంబ్రాలు పట్టు వస్త్రాలు తీసుకురావడం జరిగిందిఈ కళ్యాణోత్సవం పండుగ వాతావరణం గ్రామంలో తలపించింది ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ అన్నారం పండుగ శేఖర్ చారి ఆకుల బసవరాజ్ కృష్ణయ్య యాదయ్య యువ నాయకుడు సిద్రాల శ్యాంప్రసాద్ గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జుంటుపల్లి రామస్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమం



వికారాబాద్ జిల్లా

యాలాల మండలం జుంటుపల్లి రామస్వామి దేవాలయంలో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు సీతారామ స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా జాతర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ జాతర సందర్భంగా ఆయన పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టి తీర్థప్రసాదాలను తీసుకున్నారు ఆయన వెంబడి బి ఆర్ ఎస్ మండలయలల అధ్యక్షులురవీందర్ రెడ్డి కే కృష్ణకుమార్ మాజీ సర్పంచ్ వెంకటయ్యమల్లారెడ్డినరసింహారెడ్డి బండమీదిపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మయ్యటిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరాలి

**– రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు మల్లేష్ పటేల్**



పూడూర్, ఏప్రిల్ 06( ప్రజా జ్యోతి) :

పూడూరు మండల కేంద్రంలోని బొంగుపల్లి, ఎనికె పల్లి మరియు వివిధ గ్రామాలలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బిజెపి నాయకులు జండా ఎగరవేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లేష్ పటేల్ మాట్లాడుతూ ప్రతి పేద వాడి కోసం పనిచేసే ఏకైక పార్టీ బిజెపి పార్టీ అని ఆయన అన్నారు. ఈ దేశం మొత్తంలో అంత్యోదయ కార్డును అందించిన ఘనత భారతీయ జనతా పార్టీ దే అని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఏకత్వంతో మానవత్వం అనే సిద్ధాంతంతో పనిచేస్తుందని సిద్ధాంతం గల పార్టీ అని ఆయన కొనియాడారు. ఈ యొక్క భారతీయ జనతా పార్టీలో పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు ఆయన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఘనంగా 45.వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 06 :**

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో బి.జె.పి మండల అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ అధ్యక్షులు బందయ్య, చౌడాపూర్ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, రామాంజనేయులు, మండల ఓ.బీ.సీ మోర్చా అధ్యక్షులు వెంకటేష్,మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య,రమేష్ కొత్తపల్లి సీనియర్ నాయకులు రామచంద్రయ్య, ఆంజనేయులు, అశోక్, చాకల్ పల్లి సంతోష్, సురేష్, శంకర్ నాయక్ జయరాం నాయక్, బాల్రాజ్, జనార్ధన్, నర్సింలు,రఘు,చెన్నయ్య,రాము,కృష్ణ గౌడ్,చెన్నప్ప,పాండు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీరాముని ఆశీస్సులు పరిగి ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి

**– బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతి కిరణ్ బూనేటి**

పూడూర్ ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :

పూడూర్ మండల కేంద్రంలోని దేవినేని గూడెం గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పరిగి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని బిజెపి పరియ అసెంబ్లీ ఇన్చార్జ్ శ్రీ మారుతి కిరణ్ బునేటి ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ప్రతి గ్రామంలో నాకు శ్రీ రాముని యొక్క ఆశీస్సులు మాపై ఎప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు. దాదాపుగా కులక్చర్ల దోమ పరిగి పూడూర్ ప్రతి మండల కేంద్రంలో నేను శ్రీరామనవమి సందర్భంగా ప్రతి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించానని ఆయన అన్నారు. అలాగే దేవినోని గూడెం గ్రామంలో కూడా నాకు ఇలాంటి పర్వదినం సందర్భంగా సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న అందుకు గ్రామస్తులకు కార్యకర్తలకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జోజుల అనిల్, జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు నస్కల్ వెంకటయ్య, బిజెపి సీనియర్ నాయకులు మంచంపల్లి నర్సింలు, శ్రీనివాస్ దేవుని గూడెం గ్రామ బిజెపి యువ నాయకులు ప్రకాష్, బిజెపి నాయకులు అజయ్ గుప్తా, సుదర్శన్ మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా బిజెపి ఆవిర్భవ దినోత్సవం పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించిన కార్యకర్తలు నాయకులు

యాలాల్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి

వికారాబాద్ జిల్లా యాలాల మండలం యాలల గ్రామంలో బిజెపి పార్టీ కార్యాలయం ముందు పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులుఆకుల శివ కుమార్ పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రతి పౌరునికి చేరుతున్నాయని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కంటే కేంద్ర ప్రభుత్వం వాటాలే ఎక్కువ ఉన్నాయని అన్నారు ప్రజలకు అనుకూలంగా అనేక చట్టాలు తీసుకొచ్చి ప్రజల మెప్పును పొందిన పార్టీ బిజెపి ఒకటేనని కొన్ని ఏడారు నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పరిపాలనలో ప్రజల సంక్షేమమేలక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారుచేవెళ్ల పార్లమెంటు ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో యాలల మండలంలో పలు గ్రామాలలో సిసి రోడ్ల



నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారుఈ కార్యక్రమంలోయాలల మాజీ సర్పంచ్ రవీందర్ వికారాబాద్ జిల్లా పార్టీ నాయకులు సుదర్శన్ గౌడ్ పార్టీ మాజీ అధ్యక్షులు జంగం యాదగిరి ఓ బి సి జిల్లా నాయకులు వెంకటయ్య కృష్ణ వడ్ల శేఖర్

## ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 06 :**

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,గత కొన్ని సంవత్సరాలుగా చౌడాపూర్ గ్రామంలో అంగ రంగ వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుంది. ఆలయ కమిటీ చైర్మన్ మొత్కుపల్లి, శ్రీనివాస్ రెడ్డి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్,ఉపాధ్యక్షులు శ్రావణ్, కమిటీ సభ్యులు బందయ్య, నరేష్, రాజేష్,సంపత్,శ్రీకాంత్ టీచర్, బ్రహ్మం, అశోక్, మరియు చౌడాపూర్ బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎరుకలి కృష్ణయ్య, ముదిరాజ్, మాజీ ఉప సర్పంచ్ శివకుమార్, మాజీ అధ్యక్షులు రమేష్, బి.జె.పి పార్టీ మాజీ అధ్యక్షులు బందయ్య, సత్తయ్య, కృష్ణయ్య, నర్సింలు, రాములు, చాకలి యాదయ్య,యువ నాయకులు మఠం




రాజశేఖర్, రమేష్, అయ్య ప్రదీప్,మరియు గ్రామ ప్రజలు యువకులు మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని .అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.

# కరెంట్ తీగా తెగి పడి బాలుడి దుర్మరణం

కొడంగల్ ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి న్యూస్ :

ప్రమాద వశాత్తూ కరెంట్ తీగ తెగి పడి 9 ఏళ్ళ బాలుడు దుర్మరణం చెందిన ప్రమాద ఘటన కొడంగల్ నియోజకవర్గం బొంరాస్పేట్ మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై రహూఫ్ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన పెద్ద కుర్వ బసంతప్పకు ముగ్గురు సంతానం. ఆదివారం ఉదయం అందాజ 7 గంటలకు పెద్ద కుర్వ బసంతప్ప తన చిన్న కుమారుడు పెద్ద కుర్వ మణితేజ (9)మరియూ తల్లి పెద్ద కుర్వ గౌరమ్మ తో కల్సి ఎద్దుల కు నీళ్లు తాగించాడానికి గ్రామం లోని ప్రభుత్వ పాటశాల దగ్గరనున్న నీటి తొట్టి దగ్గరకు వెళ్ళాడు.ఈ క్రమంలో గట్టిగా గాలి వీయడం తో నీటి తొట్టి పక్క నున్న చెట్టు విరిగి పక్కనున్న కరెంట్ తీగ పై పడింది.పడడం తో కరెంట్ తీగ తెగి తొమ్మిదేళ్ళ పెద్ద కుర్వ మణితేజా పై మరియూ గౌరమ్మ పై పడడం తో షాక్ గురై మని తేజ అక్కడికక్కడే మృతి చెందగా గౌరమ్మకు తీవ్ర గాయాల య్యాయి.అస్వస్థతకు గురైన బాధితు రాలిని హుటాహుటిన కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రి కి మెరుగైన చికిత్స కోసం తరలించారు. బాలుడు దుర్మరణం చెందడంతో గ్రామం లో విషాద ఛాయాలు అలుముకున్నాయి. మృతుడి తండ్రి బసంతప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రహూఫ్ కేసు నమోదు చేసుకొనిదర్యాప్తు జరుపుతున్నట్టు తెలిపారు.



# కొడంగల్ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**- వేడుకలో పాల్గొన్న రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్ గుర్నాథ్ రెడ్డి , మాజీ ఎంపీపీ ముత్తప్ప దేశ్ముఖ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా**

**కొడంగల్ ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి న్యూస్ :**

ఉమ్మడి కొడంగల్ నియోజకవర్గంలో గ్రామ గ్రామాన శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని అభయాంజనేయ స్వామి ఆలయం దగ్గర శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. 2012 లో అభయాంజనేయ స్వామి ప్రారంభ మైనప్పటి నుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం సీతారాముల కళ్యాణం ఉత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతోందని ఆలయ శాశ్వత ధర్మకర్తలో ఒకరు ఆనంద్ లహోటి తెలిపారు . ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవ వేదంగా ఘనంగా నిర్వహించారు. అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్ గుర్నాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తాల తో కలిసి కళ్యాణోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అనంతరం కళ్యాణోత్సవం నిర్వహించిన ఆనంద్ లహోటి వారికి శాలువాల తో ఘనంగా సత్కరించారు. అనంతరం రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ సీతారామచంద్రుల ఆశీర్వాదంతో దేశము మరియు దేశంలోని ప్రజలు అందరూ సుభిక్షంగా సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాల తో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో వర్ధిల్లేటట్లు సీతారామ చంద్రుల ఆశీర్వాదం అందరిపై కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రతన్ లాల్ లహోటి మరియు అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు, పార్టీలకతీతంగా నాయకులు, పుర ప్రముఖులు , పురజనులు , భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

**కొడంగల్ ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి న్యూస్ :**

సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా ఆలయాల్లో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం జరిగింది. కిక్కిరిసిన భక్త జన సందోహం, అర్చకుల వేద మంత్రోచ్చారణలతో ఆలయాలు కిటకిటలాడాయి. భద్రాద్రి రాముడి కళ్యాణ మహోత్సవం భక్తి పారవశ్యంతో జరుపుకున్నారు. పలుధార్మిక సంఘాల ఆధ్వర్యంలో కొడంగల్ నియోజకవర్గం బొంరాస్ పేట్ మండల కేంద్రం లోనీ భక్త సమాజం ప్రాంగణంలో శ్రీ సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవాన్ని భద్రా చలంను తలపించేలా అత్యంత వైభవోపేతంగా జరిపారు. గ్రామ పురోహితులు జోషీ శ్రీనివాస్, జోషీ సత్య నారాయణ, జోషీ భరద్వాజ్ లు లోక కళ్యాణ రాముడి కళ్యాణం లోనీ ఒక్కో ఘట్టాన్ని అద్భుతంగా విశదీకరించారు. సీతా రాముల కళ్యాణ వీక్షణం వల్ల కలిగే శుభ ఫలితాలను భక్తులకు తెలియజేశారు. సీతారామచంద్రుల వలె ఆదర్శ ప్రాయంగా ప్రతి కుటుంభం మెలగాలని అర్చకులు ఆకాంక్షించారు. భద్రాచలంలో వలె 11.55 నిమిషాలకు జోషీ శ్రీనివాస్ వేద మంత్రోచ్చారణలు చేస్తుండగా జోషీ సత్యనారాయణ అమ్మవారి అత్యంత పవిత్రమైన మంగళ సూత్రాలు భక్తులకు ప్రదర్శింప జేసి,కళ్యాణోత్సవం లో కూర్చున్న జంటలచే మాంగల్య ధారణ గావించారు. అనంతరం భక్త సమాజ ప్రాంగణం లో విచ్చేసిన భక్తులకు ఉత్సవ కమిటి ఆద్వర్యం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.



## ఊరురా సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తులతో కిటకిటలాడిన ఆలయాల



**శామీర్ పేట్, ఏప్రిల్ 06,(ప్రజాజ్యోతి)**

ఉమ్మడి శామీర్ పేట్ మండలంలో ఊరురా సీతారాములా కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగాయి. మూడుచింతలపల్లి లక్ష్మాపూర్, ఉద్దెమర్రి, కేశవరం, అలియాబాద్, శామీర్‌పేట్, యాంజాల్, తుంకుంట, మలక్‌పేట్ లో ఆదివారం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి రాములోరి కళ్యాణాన్ని వీక్షించి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ



ఈటెల రాజేందర్, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వంగ లక్ష్మారెడ్డి, దోసకాయల వెంకటేష్, జాం రవి, ప్రభాకర్ రెడ్డి, వంగ భూపాల్,బొద్దుల వెంకటగిరి ప్రసాద్, వెంకట రమణ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్ గౌడ్, జెర్రిపోతుల నర్సింలు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం

**– ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ గులాం సందాని**



**యాచారం, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా రాములోరి కల్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో బొగ్గుల గుట్ట శ్రీ సీతారామ స్వామి ఆలయంలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణం ఆలయ కమిటీ చైర్మన్ గండికోట యాదయ్య ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన కల్యాణోత్సవంలో భక్తుల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనగా రాములోరి కళ్యాణోత్సవాలను తిలకించారు. రాములోరి కల్యాణోత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ గులాం సంధాని కాసాని సత్య నారాయణ, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య , సబావత్ భీంలల్ నాయక్, వివిధ గ్రామాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతా రాముల కళ్యాణం





**మల్లంపేట్, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):**

దుండిగల్ మునిసిపాలిటీ పరిదిలో గల మహేశ్వరం గ్రామంలో ఉన్నటు వంటి శ్రీ భక్త ఆంజనేయస్వామి దేవస్థానం నందు ఆదివారం రోజున శ్రీ రామనవమి సందర్బంగా సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. ఉదయం నుండే శ్రీ రాముల వారి భక్తి పాటలతో కాలనీ మారుమ్రోగింది. ఈ కళ్యాణ కార్యక్రమం లో నిరూడి గణేష్ పద్మ,సంజీవ బాలమని పాల్గొని వేదపండితుల మంత్రోచ్ఛారణల తో సీతా రాముల కళ్యాణం వైభవంగా జరిగింది. కళ్యాణం చూడడానికి వచ్చిన భక్తులందరికీ పానకం తో అన్న దాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో శ్రావణి అమ్మాయి డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుంది. ఆలయ కమిటీ నాయకులు నరేష్, శేఖర్, బాలు, రాజు, గణేష్ ,శ్రావణి, యన్.నరసింగరావు, రమేష్ ,శ్రీహరి, కృష్ణ, కె.నరసింగరావు, మహేష్ ,గ్రామ పెద్దలు, మహిళలు, పిల్లలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

చంపాపేట్ డివిజన్‌లోని మాధవ నగర్ కాలనీలో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలను చంపపేట్ ప్రజలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువజాము నుంచి రామాలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం కల్యాణాన్ని కన్నుల పండుగగా అర్చకులలు జరిపించారు. అనం తరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసినారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ భూపాల్ రెడ్డి కసిరెడ్డి శేఖర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి యాదవరావు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి దంపతులు శ్రీరామనవమి సందర్భంగా శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించినారు ఆదివారం తెల్లవారుజాము నుండి పురోహితులు వేదమంత్రాలతో భక్తిశ్రద్ధలతో కళ్యాణాన్ని కన్నుల వేడుకగా జరిపించారు అనంతరం ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి కుటుంబ సమేతంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు,తలంబ్రాలు సమర్పించారు అనంతరం అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు

## శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న129 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి)



శ్రీరామనవమి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని సూరారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ మరియు శ్రీరామ్ నగర్ ఈస్ట్ కాలనీలలో నిర్వహించిన సీతారామ కళ్యాణ మహోత్స వాలలో ముఖ్య అతిథిగా 129 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ , సీతారాముల కళ్యాణంలో పాల్గొని ఆ భగవంతు ని ఆశీర్వాదాలు పొందారు. అనంతరం కాలనీ వాసులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కమిటీ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, సురేష్, సుధాకర్ అప్పన్న, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీరామచంద్రుని కళ్యాణ వైభోగం. ఘనంగా నిర్వహణ...

కల్హే ర్. 6. ఏప్రిల్ ప్రజా జ్యోతి



సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్‌లో శ్రీరామ నవమి సందర్భంగా. గ్రామంలో గల పురాతన దేవాలయమైన శ్రీరామ ఆలయం లో. శ్రీరామ నవమి ఉత్సవాలను మరియు డోలన ఉత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు . శ్రీరామచంద్రమూర్తి కళ్యాణోత్సవాన్ని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది శాస్త్ర ఉపయు క్తమైన శ్లోకాల పట్టణములతో శ్రీరామచంద్రమూర్తి కళ్యాణోత్సవాలు. నామ కరణ మహోత్సవం. శ్రీ రామాలయంలో శ్రీరామనవమి వేడుకల మహోత్సవాలు గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగం గా. శ్రీ సీతారామ లక్ష్మణ. సమేతంగా శ్రీరామచంద్రమూర్తి యొక్క .ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. అనంతరం కొన్ని తరాలుగా వస్తున్న ఆచారం ప్రకారంగా శ్రీ రాముల వారి తొట్టెల కార్యక్రమంలో నామ కరణ మహోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవ వేడుకను తిలకిం చేందుకు గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి. కోదండ రాముని యొక్క కళ్యాణోత్సవాన్ని కన్నులారా చూసి తన్మయులై . సీతారామ జయ రామ పట్టాభిరామ. దశరథ రామ. ముక్తి ప్రసాదించురామా చల్లని దీవెనలిస్తు శాంతిని కలిగించు అని వేడు కుంటూ శ్రీరామచంద్రున్ని ప్రజలు దర్శించుకున్నారు అనంతరం భక్తుల కు అన్న ప్రసాదములను వితరణ శ్రీ రామచంద్ర ఉత్సవ నిర్వాహ కుల ద్వారా అందించడం జరిగింది.

## ఘనంగా డీసీసీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

శామీర్ పేట్, ఏప్రిల్ 06,(ప్రజాజ్యోతి)



మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు బోయిన్ పల్లి లోని తన నివాసలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మూడుచింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలివెల్లి ఆదివారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన శేషా జీవితంలో ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ, రాజకీయ జీవితం లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, ఉద్దెమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్, సీనియర్ పార్టీ నాయకులు నల్ల ప్రభాకర్ రెడ్డి, ప్రసాద్,మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ర్యాకల శ్రీకాంత్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ భూపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు టేకుల ప్రవీణ్ రెడ్డి, మేడిపల్లి బాల్ రాజు, రాంపల్లి హరిబాబు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం**

చేవెళ్ల ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి):



చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పాల్గొని బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీ బిజెపి పార్టీ అని శ్యాం ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవత వాదానికి కట్టుబడి పంక్తిలో చివరి వ్యక్తికి ప్రయోజనం చేకూరాలని అంత్యోదయ ఆచరిస్తూ అటల్ బిహారీ వాజ్పేయి అద్వానీ అగ్ర నేతల మార్గదర్శకంలో నరేంద్ర మోడీ నేతృత్వంలో బిజెపి పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. దేశ రక్షణ బిజెపి పార్టీతోనే సాధ్యమన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడానికి బిజెపి పార్టీ కృషి చేస్తుందన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని సూచించారు. బిజెపి పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి, కుంచం శ్రీనివాస్, శర్వలింగం, అడ్డెట్ల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి , జై శంకర్, కిచన్నగారి వెంకట్ రెడ్డి, సమ మాణిక్య రెడ్డి బురాన్ విట్టలయ్య, చేగురి ప్రవీణ్, బండారి చంద్రశేఖర్,మధుసూదన్ రెడ్డి, అల్లవాడ అభిషేక్, మధుకర్, పాగా వెంకటేష్, పిసరి శ్రీకాంత్ రెడ్డి, బర్ల కృష్ణ, శ్రీనివాస్, ఎరుకల యాదయ్య, ఎం రవీందర్ రెడ్డి మహిపాల్, చాకలి శ్రీనివాస్, హేమంత్ రెడ్డి, కేశపల్లి, చంద్రశేఖర్, బీరప్ప, భార్గవ్ రెడ్డి , ధనుష్ రెడ్డి, సందీప్, గుడిపల్లి వంశీ, జయసింహ, నవీన్, మల్లారెడ్డి, మహేందర్, కృష్ణ, దామోదర్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

చేవెళ్ల ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి):

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల గ్రామానికి చెందిన గోవింద గారి తరుణి అలియాస్ యమునా భర్త పురుషోత్తం రెడ్డి వయసు 30 సంవత్సరాలు రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. 5 వ తేదీన అందాజ 11 గంటల సమయంలో ఇంట్లో తన బెడ్ రూమ్ లోకి వెల్లి గడియ పెట్టుకుంది. ఇంట్లో వాళ్ళు పిలిచినా తలుపు తీయకపోవడంతో తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా చున్నితో ఫ్యాన్ కురేసుకొని మరణించిందని తెలిపారు. విషయం తెలుసుకున్న మృతురాలి తల్లి సూర్య పద్మావతి భర్త పెంట రెడ్డి కాళీమందిర్ హైదరాబాద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కల్యాణం కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

మన్సూరాబాద్ డివిజన్ లోని శ్రీరామ్ నగర్ కాలనీలో శ్రీ షిరిడి సాయిబాబా సంస్థానం ట్రస్ట్ చైర్మన్, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగింది ఉదయం తెల్లవారుజాము నుండి విశష పూజా కార్యక్రమాలు నిర్వహిం చినారు కళ్యాణాన్ని కన్నుల పండుగగా పురోహితులు జరిపించ చారు సీతారాముల కళ్యాణ మహోత్సవానికి తలంబ్రాలను, పట్టు వస్త్రాలు సమర్పించిన వారు ముత్యాల తలంబ్రాలను కార్పొరేటర్ నివాసం నుండి ఆలయం వరకు ఎంతో ఘనంగా ఊరేగింపుతో భాజా భజంత్రీలతో కొప్పుల లతా నర్సింహ్మా రెడ్డి చేతుల మీదుగా సమర్పిం చడం జరిగింది. రాముల వారి తరఫున నుండి కొప్పుల ఉమా సర్వేశ్వర్ రెడ్డి దంపతులు సమర్పించడం జరిగింది. సీతమ్మ వారి తరఫునుండి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రేఖా మధుసూదన్ రెడ్డి దంపతులు సమర్పించడం జరిగింది. అనంతరం భక్తులకి తీర్థ ప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నవారు టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ , ఎల్బీనగర్ ఏసిపి కిష్టయ్య ,టిటిడి బోర్డు మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి, జబర్దస్త్ కమెడియన్ రమేష్ మరియు వివిధ పార్టీ ప్రజా ప్రతినిధులు, వివిధ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా సీతారామ కల్యాణోత్సవాలు

**- పాల్గొన్న కార్పొరేటర్ బోహిని దర్శన్, సంఘసేవకులు లక్కు శివకుమార్**



హైదరాబాద్, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :

శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఆదివారం జియాగూడ, పురానా పూల్ పరిసర ప్రాంతాలలోని పలు ఆలయాలు, ఆశ్రమాలలో సీతా రాముల కల్యాణోత్సవాలతో భక్తులు చేసిన జైశ్రీరామ్ జై శ్రీరామ్.. నినాదాలతో పరిసరాలన్నీ మారుమ్రోగాయి. సీతారామ కల్యాణోత్సవ వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. జియాగూడలోని రంగనాథ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారామ కల్యాణోత్స వాలకు కార్పొరేటర్ బోహిని దర్శన్, బీజేపీ పార్టీ నేత రాజేందర్, భారాస నేత మంతటి నర్సింహులు తదితరులు ముఖ్యఅతిథులుగా విచ్చేశారు ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షుడు లక్కు శివకుమార్, అధ్యక్షుడు ఉల్పె శ్రీనివాస్, సభ్యులు ఎల్.అమర్ నాథ్, వేలాదిగా భక్తులు పాలొ న్నారు. జియాగూడ బల్దియా కాలనీలోని సమర్థ నారాయణ ఆశ్రమం, కామధేను గోశాలలోని ఆలయంలో శ్రీరామ నవమిని పురస్కరించుకొని శ్రీరామ సప్తాహ మహోత్సవాలను ప్రారంభించారు. ఆశ్రమ నిర్వా హకులు ప్రభుదత్ మహారాజ్, రాఘవల నేతృత్వంలో ఆదివారం ఉదయం రామతారక హోమం, శ్రీరామ జన్మోత్సవం, ఊయల వేడుక లు,ప్రత్యేక పూజల అనంతరం సీతారామ కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం మంగళహారతి, మహా అన్నప్రసాదాల వితరణ జరిగింది శ్రీరామ సప్తాహ వేడుకలు ఈనెల 12వ తేదీ చైత్రశుద్ధ పౌర్ణమి హనుమాన్ జయంతి వరకు నిర్విరామంగా కొనసాగుతామని, ప్రతీరోజు శ్రీరామ తారకహోమం, రామనామ జపోత్సవాలు ఉంటాయని నిర్వా హకులు ప్రభుదత్ మహారాజ్ వివరించారు.హనుమాన్ జయంతి రోజున తెల్లవారు జామున వీర హనుమాన్ జన్మోత్సవం, ప్రత్యేక పూజల తదనం తరం ఉదయం 9 గంటలకు శ్రీరామ రథోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.

# ఘనంగా వివిధ కాలనీలలో శ్రీరామనవమి వేడుకలు



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

వనస్థలిపురం పరిధిలోని వివిధ కాలనీలలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించినారు ఆదివారం ఉదయం తెల్లవారుజామున వివిధ ఆలయాలలో కళ్యాణ మహోత్సవం వేదమంత్రాలతో పండితులు ఘనం గా నిర్వహించారు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వీరాంజనేయ కాలనీ శ్రీనివాసపురం కాలనీ మెడికల్ అండ్ హెల్త్ కాలనీ ఆఫీసర్స్ కాలనీ గాయత్రి నగర్ ఫేస్ 2 ఏపీఆర్ క్రిస్టల్ విల్లా.భవాని ఎన్క్లేవ్ ఎస్ కే డి నగర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం బి.యన్.రెడ్డి నగర్ దేవి పోచమాంబ ఆలయం మారుతీ నగర్ శ్రీపురం కాలనీ బృందావన్ మెడోస్ జక్కిడి నగర్ కాలనీ చైతన్య నగర్ ఆర్ఎస్ఎస్ గ్రౌండ్ ఎన్జీవోస్ కాలనీ వైదేహి నగర్ హనుమాన్ దేవాలయం విజయపురి కాలనీ ఫేస్ 2 సాహెబ్ నగర్ హనుమాన్ దేవాలయం. హస్తినాపురం శ్రీనివాస కాలనీ హస్తినాపురం అగ్రికల్చర్ హస్తినాపురం సాయి బాబా దేవాలయం శ్రీనివాస కాలనీలలో నిర్వహించినారు శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సామ రంగా రెడ్డి మరియు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొ రేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలను అన్నదాన కార్య క్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు రఘురాం నేత, నరసింహారెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, రవిశంకర్,మహేష్ గౌడ్, సురేష్ కుమార్,భాను,దుర్గా ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత రామకోటి పుస్తకాల పంపిణీ



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దుం నగర్ లోని ఆంజనేయస్వామి ఆలయంలో శివాజీ యూత్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో బచ్చు మౌనిక ఆంజనేయులు సహకారం తో రామకోటి పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారుఈ కార్య క్రమాని కి ముఖ్యఅతిథిగాయువజన నాయకులు కొలుకుల జైహింద్. స్. ఐ శంకర్. హాజరై రామకోటి పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జైహింద్ మాట్లాడుతూ వేసవికాలంలో చిన్నారులలో దైవభక్తిని పెంపొందించడానికి శివాజీ యూత్ అసోసియేషన్ చేసిన ప్రయత్నాన్ని ఆయన కొనియాడారు. ఈ కికార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు శివకుమార్ గన్నారం, సతీష్ షిండే, ఆంజనే యులు గుప్తా, బాచు మౌనిక, వీరేష్, శ్రీ సాయిలు, యశ్వంత్, కూర రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



షాబాద్ ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి)

షాబాద్ మండలం మన్మర్రి గ్రామంలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణం

## నాన్ దార్ ఖాన్ పెట్ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



షాబాద్ ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి)

నాన్ దార్ ఖాన్ పెట్ లో శ్రీరామనవమి వేడుకలు లో మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహారెడ్డి మాజీ ఎంపిటిసి వెంకటరెడ్డి బిజెపి సీనియర్ నాయకులు రాజీవ్ రెడ్డి, మాధవ రెడ్డి, లింగారెడ్డి, జంగా రెడ్డి, శ్రీశైలం ఎర్ర చెన్నయ్య శ్రీనివాస్ గౌడ్ జంగయ్య అశోక్ సందీప్ రెడ్డి రాజేందర్ రెడ్డి పద్మా రెడ్డి గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

# బొలెరోలో తరలిస్తున్న కోటి విలువైన గంజాయి పట్టివేత

- ముగ్గురు అరెస్ట్, పరారీలో మరో ఇద్దరు
- విలేకరుల సమావేశలో వివరాలు వెల్లడించిన డీసీపీ కోటి రెడ్డి




**శామీర్ పేట్, ఏప్రిల్ 06,(ప్రజాజ్యోతి)**

మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ పోలీసు స్టేషన్ పరిధిలోని కోటీ రూపాయల విలువ చేసే గంజాయిని శామీర్ పేట్ పోలీసులు, ఎస్ వో టీ పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం మేడ్చల్ జోన్ డీసీపీ కోటి రెడ్డి విలేకరుల సమావేశలో వివరాలు వెల్లడించారు. ఓఆర్ఆర్ టోల్ ప్లాజా దగ్గర భారీ గా గంజాయి సరఫరా చేస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. గంజాయి తరలిస్తున్న వారి వద్ద నుంచి 273 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.దీని విలువ దాదాపు రూ. కోటి వరకు ఉంటుందని అంచనా వేసినట్లు తెలిపారు. బాలానగర్ ఏస్వోటీ, సివిల్ పోలీసులు కలిసి పక్కా సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నట్లు మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి తెలిపారు. బోయిన్ పల్లి లో ప్యాకర్స్ అండ్ మూవర్స్ నడుపుతున్న పంజాబ్ కు చెందిన పర్దీప్ కుమార్ కు సోహెల్ పరిచయం అయ్యాడు. సోహెల్ పై గతంలో ఏన్డీపీఏస్ చట్టం ప్రకారం కేసు నమోదు అయ్యింది ప్రస్తుతం బెయిల్ పై ఉన్నాడు. పర్దీప్ కుమార్ కు సోహెల్ తన వద్ద ఉన్న బోలేరో వాహనంలో గంజాయి తరలించి సొమ్ము చేసుకోవచ్చని ఆశ చూపాడు. వీరు ఇద్దరు ఒడిస్సాలో గంజాయిలో అమ్మకాలు జరిపే సుభి బిశ్వాస్ ను కలిశారు. ఈ మేరకు పథకం ప్రకారం హర్యానాకు చెందిన డ్రైవర్ సన్నీ, హెల్పర్ మనీష్ కుమార్ కు గంజాయి సరఫరా తీసుకురావాలని సూచించి సుభాష్ కు రూ,1,25 లక్షలు చెల్లించారు. అక్కడి నుంచి బొలెరోలో తరలిస్తున్న వాహనంలో ఇంటి సామగ్రి మద్యలో బాక్స్‌లో ప్యాకింగ్ చేసుకుని పకడ్బందీగా తీసుకుని వచ్చేలా ఫోన్ లు చేసుకోకుండా వాట్సాప్ ద్వారా సమాచారాన్ని పంచుకుంటూ వస్తున్నారు. ఎస్వోటీ పోలీసులకు ఉన్న పక్కా సమాచారం మేరకు దాడి చేయగా ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల దాడిలో రూ.95 లక్షల విలువ చేసే ఎండు గంజాయి, బోలేరో వాహనం, మొబైల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని అదుపులోకి తీసుకోగా మరో ఇద్దరు పరారీలో ఉన్నారని డీసీపీ తెలిపారు. ప్రజలు గంజాయ అక్రమ రవాణాపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా వాట్సాప్ నంబర్ 9490617444 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని డిసిపి కోరారు. మేడ్చల్ ఎస్ఓ టీ డీసీపీ శ్రీనివాస్, అదనపు డీసీపీ, విశ్వ ప్రసాద్, పేట్ బషీరా బాద్ ఏసీపీ రాములు, ఎస్ హెచ్ ఓ శ్రీనాథ్, బాలానగర్ ఎస్ ఓ టీ ఇన్స్పెక్టర్ శివకుమార్, డిఐ గంగాధర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణ వైభోగమే చేవెళ్ళ, కౌకుంట్ల గ్రామంలో రాముని కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే యాదయ్య, మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి



**చేవెళ్ల ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల పరిధిలోని చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని హనుమాన్ ఆలయం వెంకటేశ్వర స్వామి పుష్కరిణి హనుమాన్ మందిరం, ముడిమ్యాల రామాలయం, దామరిగిద్ద రామాలయం, రామన్నగూడ, పామెన గ్రామంలో సాయి బాబా ఆలయం, మీర్జాగూడ హనుమాన్ మందిరం, కౌకుంట్ల హనుమాన్ మందిరం, పల్గుట్ట, కుమ్మెర గ్రామాలలో శ్రీరాముని కళ్యాణం అంగ రంగ వైభవంగా జరిగింది. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో జరిగిన శ్రీ రాముని కల్యాణోత్సవంలో స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు. కౌకుంట్ల గ్రామంలో జరిగిన కళ్యాణ మహోత్సవానికి మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. పిల్ల పాపలతో చిన్న పెద్దలు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణాల్లో పానకం, పరమాన్నం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరాముని నామస్మరణతో గ్రామాలు మార్మోగాయి. ఈ కళ్యాణ మహోత్సవంలో పూజారులు రామాయణం విశిష్టతను ప్రజలకు తెలిపారు. భార్య భర్తల బంధం, అన్నదమ్ముల అనుబంధం, రామ భక్త హనుమాన్ సేవ గుణం, కష్ట కాలంలో సమిష్టి కుటుంబ తోడ్పాటు గూర్చి గొప్పగా వర్ణించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పెద్దలు రామ భక్తులు హిందూ సమాజం బందు బలగం పాల్గొన్నది. పిల్ల పాపలతో చిన్న పెద్దలు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణాల్లో పానకం, పరమాన్నం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరాముని స్మరణతో గ్రామాలు మార్మోగాయి. ఈ కళ్యాణ మహోత్సవంలో పూజారులు రామాయణం విశిష్టతను ప్రజలకు తెలిపారు. హక్కుల కంటే బాధ్యత గొప్పదని "రామ తత్వం" చెబుతుందని కష్టంలో కలిసి నడవాలని "సీతతత్వం కుటుంబ బాధ్యతలు కలిసి పంచుకోవాలని "లక్ష్మణ తత్వం" నమ్మిన వారి కోసం దేనికైనా సిద్ధమని ఆంజనేయ తత్వం' చెబుతుందని అభివర్ణించారు.ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు ఆయా గ్రామ ప్రజలు రామ భక్తులు పాల్గొన్నది.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న 6 టిప్పర్లు పట్టివేత

- అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు:ఎస్సై నవీద్



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):**

కృష్ణా నది నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆరు టిప్పర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని కృష్ణా మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని గుడెబల్లూరు గ్రామ శివారులో ప్రవహిస్తున్నటువంటి కృష్ణానది నుండి కర్ణాటకకు అర్ధరాత్రి ఇలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఆరు టిప్పర్లలో ఇసుకను తరలిస్తున్న సమయంలో కృష్ణ పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 06 టిప్పర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి ఆరుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని కృష్ణ ఎస్సై ఎస్ ఎం నవీద్ తెలిపారు. కృష్ణా నది నుండి ఎలాంటి ప్రభుత్వాలు మతి లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతాయని ఎస్ఐ హెచ్చరించారు.

## శ్రీ రామనవమి వేడుకల్లో పాల్గొన్న పట్నం సాన్విఅవినాష్ రెడ్డి



**షాబాద్ ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి)**

షాబాద్ మండలంలోని సీతారాంపూర్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి గారి సతీమణి పట్నం సాన్విఅవినాష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కన్నుల పండుగ శ్రీరామనవమి వేడుకలు



**అల్లాదుర్గం ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం. అల్లాదుర్గం మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలను ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ముస్లాపూర్, పెద్దాపూర్, చిల్వర్ తో పాటు అల్లాదుర్గం లోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో కన్నుల పండుగ సీతారామ కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవం తిలకించడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ప్రసిద్ధి చెందిన పురాతన శ్రీ వెంకటేశ్వర ఆలయంలో వేద పండితులు ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. సాయంత్రం స్వామివారి పల్లకి సేవ గ్రామ పురవీధులలో భక్తి శ్రద్ధలతో, భజనలతో ఘనంగా నిర్వహించారు.

## గోవింద క్షేత్రంలో సీతారాముల కళ్యాణం



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని గోవింద క్షేత్రంలో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం సాయంత్రం ప్రదోష కాలంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కే.శ్రీకాంత్ చార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు,భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రతి గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీరాముని కళ్యాణ మహోత్సవం

## - శ్రీరాముని నామస్మరణతో మార్మోగిన యెన్నెపల్లి హనుమాన్ దేవాలయం



మొయినాబాద్ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్నెపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం యెన్నెపల్లి గ్రామంలో హనుమంతుని దేవాలయం దగ్గర ఆదివారం రోజు సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పూజా కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కావలి రమేష్ ముదిరాజ్, అనిత దంపతులు మరియు కావలి ప్రేమ్ ముదిరాజ్, సంధ్య పూజలో పాల్గొన్నారు, దేవాలయం ఆవరణలో మామిడాకు తోరణాలు మరియు పూలతో అలంకరించడం, ఎక్కడ చూసినా శ్రీరామనామ స్మరణతో హనుమంతుని దేవాలయం మార్మోగింది.అదే విధంగా సీతారాముల కళ్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని యెన్నెపల్లి శ్రీ హనుమంతుని దేవాలయం లో శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. గ్రామానికి చెందిన వందలాది మంది భక్తులు శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలకు హాజరయ్యారు .వందలాది మంది భక్తుల సమక్షంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్యన శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలను కమనీయంగా నిర్వహించారు. కళ్యాణ వేడుకల అనంతరం స్వామివారి అక్షింతలను తలపై చల్లుకొని భక్తులు ధరించారు, ఈ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలకు హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి, సంగం వినాయక రావు, అల్లం రామ్ చందర్ గౌడ్, కావలి జనార్ధన్ ముదిరాజ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమ్మరి రాము, బిఆర్ఎస్ అధ్యక్షులు పెంద్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రాజేష్, ప్రవీణ్ రెడ్డి, కావలి సుభాష్ ముదిరాజు,కుమ్మరి శ్రీనివాస్, కుమ్మరి సుధాకర్,పెంద్యాల రఘు, న్యాలాటి విగ్నేష్, కుమ్మరి వెంకటేష్, అల్లం హరీష్ గౌడ్, రాకేష్, నడికుడా విగ్నేష్, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఆడపడుచులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేయాలి

## - దుద్దాగు మాజీ సర్పంచ్ గూడెం సురేందర్,పండరి గౌడ్
## - దుద్దాగు గ్రామంలో సన్న బియ్యం పంపిణీ



చేవెళ్ల ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి):

అర్హులైన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేయాలని దుద్దాగు గ్రామ మాజీ సర్పంచ్ గూడెం సురేందర్ అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని తలారం గ్రామపంచాయతీ దుద్దాగు గ్రామంలో ఆదివారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ గూడెం సురేందర్, పండరి గౌడ్ పాల్గొని సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి పేదవాడు సంతోషంగా ఉండాలనేది ప్రజా ప్రభుత్వం ఉద్దేశమని అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ చేయాలని కోరారు. రేషన్ డీలర్ గూడెం గోపాల్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని శ్రమకుతగ్గ జీతభత్యాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోనపురం అశోక్, గూడెం సత్తయ్య, దొడ్ల శ్రీనివాస్, గూడెం నవీన్, గూడెం యాదగిరి, దుంపల రత్నయ్య, యాదయ్య, నరసింహులు, పోచయ్య కిష్టయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మన్మరి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా జెండా ఎగరవేసిన బిజెపి నాయకులు





షాబాద్ ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి)

భారతీయ జనతా పార్టీతోనే అభివృద్ధి సాధ్యం బీద మధ్యతరగతి ప్రజల శ్రేయస్సు కోసం అనేక పథకాలు రూపొందించి, అమలుపరచడంలో అగ్రగామి భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించిన మన్మరి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు షాబాద్ మండల్ మన్మరి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జండను ఎగరవేరడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ. భారతీయ జనతా పార్టీ పేద మధ్యతరగతి ప్రజల శ్రేయస్సు కోసం అలుపెరుగని పోరాటం చేసి కేంద్రంలో అధికారం చేజిక్కించుకొని పేదవాన్ని కష్టాలను దూరం చేయడం కోసం అనేక పథకాలు రూపొందించి అమలుపరుస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుపరిచిన పథకాలను భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్త లు బీద మధ్యతరగతి ప్రజలకు చేరవేయాలని అన్నారు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసం ప్రతిక్షణం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మన్మరి గ్రామ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బూత్‌లో బీజేపీ జెండా ఎగరాలి

## -బిజెపి జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి

ప్రతి బూత్ లో బిజెపి జెండా ఎగరాలని నాగర్కర్నూల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వేముల నరేందర్ రావ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ వద్ద బిజెపి జెండా ఎగరాలని కార్యకర్తలు అందుకు సన్నద్ధం కావాలని గత పదేళ్లుగా ప్రధాని నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలన అందిస్తున్నారని,బి జె పి పాలన లో దేశం శక్తివంతంగా ఎదుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిర్సన గండ్లలో వైభవంగా రాములోరి కల్యాణం

## - పాల్గొన్న మంత్రి కృష్ణారావు,ఎమ్.పి.మల్లు రవి





నాగర్ కర్నూల్, ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి

రాష్ట్రంలో రెండో అపర భద్రాద్రిగా పేరుగాంచిన నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలం సిర్సనగండ్లలోని సీతా రామచంద్ర స్వామి దేవాల యంలో ఆదివారం సీతా రాముల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రామాయణం మనకు ఎన్నో జీవిత పాఠాలను నేర్పిస్తుందని, ముఖ్యంగా కుటుంబ బాంధవ్యాల గురించి వర్ణిస్తుందని మంచికి, చెడుకు మధ్య తారతమ్యాన్ని చెడు చేసిన వాళ్లను క్షమించగలిగే గుణాన్ని మనకు నేర్పిస్తుందని ప్రస్తుతం సమాజంలో ఎన్నో అఘాయిత్యాలను చూస్తున్నామని, ఇలాంటి ఘటనలు చోటు చేసు కోవడానికి ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, భార్యాభర్తల మధ్య సంబంధాలు సరిగ్గా లేక పోవడం,ఇంట్లో మంచి మాటలు చెప్పే పెద్దలు లేకపోవడం, భార్యాభర్తల మధ్య అర్థం చేసుకునే స్వభావం లేకపోవడం ప్రధాన కారణమని,సీతా రాముల బాంధవ్యం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందిని, తండ్రి మాట జవదాటని శ్రీరాముడు తమ జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా ఒకరిని ఒకరు విడవలేని సీతారామ చంద్రులు అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీరామనవమి వేడుకలు



అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి )

అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని తొర్రూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ గోదా రంగనాయక స్వామి దేవస్థానం ప్రాంగణంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయ కమిటీ చైర్మన్ నల్లబోలు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,తెలంగాణ రాష్ట్ర రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి విచ్చేసి శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు గ్రామంలో ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పండుగ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కళ్యాణ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ నల్లబోలు అనిల్ రెడ్డి మాట్లాడుతూ కళ్యాణ వేడుకలకు విచ్చేసే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశామన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులకు తాగునీటికి ఎలాంటి ఆటంకం లేకుండా చేశామన్నారు. కళ్యాణ వేడుకలకు విచ్చేసిన భక్తులతో ఆలయ పరిసర ప్రాంతాలు జన సంద్రాన్ని తలపించాయన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్,కాంగ్రెస్ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, డైరెక్టర్లు సమ్ రెడ్డి వెంకట్ రెడ్డి, మేకం ఎల్లయ్య, బాలగోని భూషణం గౌడ్, దప్పు సుమలత శ్రీను తదితరులు శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు.

## శ్రీ సీత రాముల కళ్యాణం34వ వార్షికోత్సవము

శంషాబాద్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి

అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం పెద్దతుప్రా గ్రామం శంషాబాద్ మండలం, రంగారెడి జిల్లాలో భాగంగా ఆదివారం స్వస్తిశ్రీ విశ్వ వాసు నామ సంవత్సర శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది ఆదివారం శ్రీరాముని సీతాదేవి ఎదుర్కోలు మరియు కళ్యాణం జరిగింది ఈ కళ్యాణ మహోత్సవంలో మరియు హెూమం యజ్ఞంలో కుడా కొన్ని జంటలు పాల్గొన్నారు, ఈ కల్యాణ మహోత్సవం లో గ్రామ పెద్దలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనారు,అదేవిదంగా ఇక్కడ అన్న దానము మరియు ఉగాది పచ్చడి ఇవ్వడం జరిగింది

## కవాడిపల్లిలో శ్రీశ్రీశ్రీ కోదండ రామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు

- శ్రీరామనవమి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ దూసరి సుజాత యాదయ్య గౌడ్

అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి)

అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కవాడిపల్లి గ్రామంలో కొండపై కొలువై ఉన్న శ్రీ కోదండ రామచంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా శ్రీశ్రీశ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి తో కలిసి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కవాడి పల్లి గ్రామ భక్తులే కాకుండా పరిసర ప్రాంతాల నుండి భక్తులు స్వామివారి కళ్యాణ మహోత్సవానికి భారీగా తరలి రావడంతో ఆలయ ప్రాంగణం రామనామ స్మరణతో మారం రోజు జన సంద్రాన్ని తలపించింది. ఆలయ కమిటీ సభ్యులు కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేశారు.కవాడి పల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ దూసరి సుజాత యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి పండుగ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన భక్తులను అలరించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులు భారీగా చేరుకోవడంతో మగాడి పెళ్లి గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం చోటు చేసుకుంది. ఆలయ కమిటీ సభ్యులు భక్తుల కోసం అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి బింగి దేవదాసు గౌడ్, సహకార బ్యాంక్ సభ్యులు రాజశేఖర్, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## నేషన్ ఫస్ట్.. పార్టీ నెక్స్ట్.. సెల్ఫ్ లాస్ట్..

అందోలు, (ప్రజా జ్యోతి):

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో బిజెపి వట్టిపల్లి మండల అధ్యక్షులు అశోక్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన అందోల్ అసెంబ్లీ ఇంచార్జ్ జగదీశ్వర్, కన్వీనర్ చంద్రశేఖర్ లు మాట్లాడుతూ నేషన్ ఫస్ట్.. పార్టీ నెక్స్ట్.. సెల్ఫ్ లాస్ట్.. అనే నినాదంతో తమ పార్టీ 1980 ఏప్రిల్ 06న అటల్ బిహారీ వాజ్పేయి ఆధ్వర్యంలో ఏర్పడిందని నేటికీ అదే నినాదంతో పని చేస్తుందని పేర్కొన్నారు. పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త దేశం పట్ల అమితమైన దేశభక్తి కలిగి ఉంటారని, వారి మొదటి ప్రయారిటీ దేశం సుభిక్షంగా ఉండడమే అని అన్నారు. భారతీయ జన సంఘ్ నుంచి భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చెంది ఇద్దరు ఎంపీలతో మొదలైన పార్టీ ప్రస్థానం వరుసగా మూడు పర్యాయాలు అధికారం చేజిక్కించుకోవడం అంటే అందులో నిస్వార్థ కార్యకర్తల నిబద్ధత కనిపిస్తుందని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు అశోక్, అందోల్ అసెంబ్లీ ఇన్చార్జ్ జగదీశ్వర్ పటేల్, అందోల్ అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్, సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ కౌన్సిల్ మెంబర్ కలాలి సురేష్ గౌడ్, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు పట్లోళ్ల అరవింద్, దత్తు రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శివమూర్తి, సీనియర్ నాయకులు వెంకట్రావు, మండల జీవన్ యాదయ్య, బీరప్ప మండల సోషల్ మీడియా కన్వీనర్ రాజు, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు సంగమేశ్వర్, బీజేవైఎం మండల అధ్యక్షులు పాండు, రాజశేఖర్, మహేష్ కుమార్, నవీన్ చారి, నాగేష్ చారి, శేఖర్, గోపాల్, దుద్యాల పాండు, రవీందర్, బి రాజు, కమలాకర్ తదితరులు పాల్గొని భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.




## సీతారాముల కళ్యాణం కమనీయం రమణీయం

- తాళిబొట్టును ప్రజలకు చూపిస్తున్న మండికారి బాలాజీ

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి ప్రతినిధి )

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం సీతారాముల కళ్యాణ మహోత్సవం వేలాది భక్తుల నడుమ కమనీయం రమనీయంగా కొనసాగింది. అంతకు ముందు భక్తులు స్వామి వారి దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం శ్రీరామనవమి సందర్భంగా సంస్కృతిగ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు చేసిన కూచిపూడి నృత్యాలు భక్తులకు ఎంతోగానో ఆకట్టుకున్నాయి. అదేవిధంగా కళ్యాణ మహోత్సవం సందర్భంగా ప్రముఖ కవి గాయకుడు సామాజిక వేత, బిజెపి రాష్ట్ర నాయకుడు, అంజనీ మాత అసోసియేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మండికారి బాలాజీ తాళిబొట్టును ప్రజల సందర్శన నిమిత్తం తిప్పుతూ, సీతమ్మ తల్లి మేనమామగా మండికారి బాలాజీ వ్యవహరిఎచారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, శివసేన రాష్ట్ర అధ్యక్షుడు శివాజీ, మాజీ ఎంపీపీ రామనాథం, కౌన్సిలర్ గౌరీ శంకర్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, గోరక్ష ప్రముఖ రంగినేని రవీందర్, ఉమా మహేశ్వర ఆలయ మాజీ చైర్మన్ కందూరు సుధాకర్, బిజెపి నేతలు చందులాల్, శివా చంద్రులు విహెచ్పి నాయకులు వీర బొమ్మ దామోదర్ శెట్టి, ప్రధాన కార్యదర్శి దాస పత్రి శకుంతల, కోశాధికారి ఓబుల శెట్టి హేమలత, ఉపాధ్యక్షులు శివ కృష్ణవేణి, భూపాన్ని చంద్రకళ, కార్యదర్శులు మండికారి లక్ష్మీబాయి సంగీత భాయ్ సంధ్య భాయ్, వరలక్ష్మి, అశ్విని, గంగాబాయ్, దుర్గాబాయి వెంకటేశ్వర శర్మ వేలాది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

